


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 01 సంచిక : 317 | మంగళవారం 31 డిశంబర్ 2024 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-01 ISSUE - 317 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 31 TUESDAY DECEMBER 2024 PAGES : 8 Rs :2-00

## నాగబాబుకు మంత్రి పదవి దక్కేదెప్పుడు

### తేల్చేసిన పవన్..!



అమరావతి: మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి అవ్వటం పై పవన్ ఆసక్తి కర వ్యాఖ్యలు చేసారు. అల్లు అర్జున్ ఎపిసోడ్ పైన తొలిసారి స్పందించిన పవన్ అనేక అంశాలను ప్రస్తావించారు. అల్లు అర్జున్ ను ఒంటరి చేసారని.. గొటితో పోయే దానిని గొడ్డలి వరకు తెచ్చుకున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ సినీ ఇండస్ట్రీకి ఇస్తున్న మద్దతును పవన్ ప్రశంసించారు. రేవంత్ కాబట్టే హీరోను అరెస్ట్ చేయగలిగారని చెప్పుకొచ్చారు. రెండో రోజే బాధిత కుటుంబాన్ని పరామర్శించాల్సి ఉందన్నారు. తన జిల్లాల పర్యటన పైన పవన్ క్లారిటీ ఇచ్చారు.

**మంత్రిగా నాగబాబు** : నాగబాబు ను మంత్రి వర్గంలోకి తీసుకుంటున్నట్లు రాజ్యసభ అభ్యర్థుల ఖరారు వేళ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అయితే, ఎప్పుడు మంత్రివర్గ విస్తరణ ఉంటుందనే చర్చ రాజకీయంగా కొనసాగుతోంది. ఇప్పుడు డిప్యూటీ సీఎం పవన్ ఈ అంశం పైన ఆసక్తి కర అంశాలను వెల్లడించారు. తాను కులం చూసి నేను మనుషులను ఎంచుకోలేదని .. కులాలను చూసి పదవులు ఇవ్వడం లేదని చెప్పుకొచ్చారు. తనతో కలిసి పార్టీ కోసం పని చేసిన వారిని నేను చూసుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. తన కోసం, తనతో పని చేసిన వాళ్ళను గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తాము గతంలోనే నాగబాబుకు రాజ్యసభ ఇవ్వాలని భావించామని వెల్లడించారు.

**నాగబాబు త్యాగం చేసారు** : కానీ, కొన్ని ప్రాధాన్యతలు .. రాజకీయ కారణాలతో రాజ్యసభ పదవిని త్యాగం చేయాల్సి వచ్చిందని పవన్ వివరించారు. నాగబాబుకు ఎంఎల్సీ పదవి ఇచ్చుకే మంత్రి వర్గంలోకి తీసుకోవాలని భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన ఇప్పుడే బలపడుతున్న పార్టీగా అనుకోవాలన్నారు. నాగబాబు విషయంలో అడుగుతారని.. జగన్ విషయంలో ఎవరూ అడగరని వ్యాఖ్యానించారు.

## లైంగిక వేధింపుల వివాదం తర్వాత తొలిసారి సందేశ్‌ఖాలీకి మమతా బెనర్జీ



న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో స్థానిక మహిళలపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) పార్టీ నేతలు అత్యాచారానికి తెగబడడం తోపాటు భూములను కబ్జా చేసినట్టు ఈ ఏడాది మొదట్లో ఆరోపణలు వచ్చాయి. దేశవ్యాప్తంగా ఇది తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో టీఎంసీ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తొలిసారి నేడు సందేశ్‌ఖాలీలో పర్యటించనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన పర్యటనపై మమత గత వారం మాట్లాడుతూ సందేశ్‌ఖాలీ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను పంపిణీ చేయడంతోపాటు వారి సమస్యలను పరిష్కరించబోతున్నట్టు చెప్పారు. వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఈ ప్రాంతంలో దాదాపు 20 వేల మంది ప్రయోజనం పొందబోతున్నట్టు చెప్పారు. స్టేజిపై తాను 100 మందికి వివిధ పథకాలకు సంబంధించి సర్టిఫికెట్లను ఇవ్వబోతున్నట్టు చెప్పారు. కాగా, రేషన్ పంపిణీకి సంబంధించి కోట్ల రూపాయల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సందేశ్‌ఖాలీకి చెందిన టీఎంసీ నేత షేక్ షాజహాన్ ఇంటిపై దాడికి వెళ్లిన ఈడీ అధికారులపై ఈ ఏడాది జనవరిలో దాడి జరిగింది. వారి వాహనాలను ధ్వంసం చేశారు. ఈ ఘటన తర్వాత సందేశ్‌ఖాలీకి చెందిన పలువురు మహిళలు షాజహాన్, ఆయన అనుచరులపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ భూములను ఆక్రమించుకోవడంతోపాటు తమపై లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇది రాజకీయంగానూ దుమారం రేపింది. షాజహాన్‌ను అరెస్ట్ చేయాలంటూ బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్ పార్టీలు డిమాండ్ చేశాయి. 55 రోజుల తర్వాత షాజహాన్ అరెస్టయ్యారు. అనంతరం ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, ఈ ఘటన వెనక బీజేపీ కుట్ర ఉందని అప్పట్లో మమత ఆరోపించారు. ఈ ఘటన తర్వాత మమత తొలిసారి నేడు సందేశ్‌ఖాలీని సందర్శించనున్నారు.

## మహిళలకు ఉచిత బస్సుకు ముహూర్తం ఫిక్స్..!

### చంద్రబాబు ఆదేశాలు..



అమరావతి: ఏపీలో కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ మాత్రం ఇప్పటివరకూ అమలు కాలేదు. దీనిపై ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి వచ్చారు. ఆ వివరాలను ఇవాళ మరోసారి సీఎం చంద్రబాబుతో అధికారులు చర్చించారు. ఇందులో ఎప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అవకాశం కల్పించాలన్న దానిపై ఓ క్లారిటీకి వచ్చినట్లు సమాచారం. ఏపీలో కూటమి సర్కార్ సూపర్-6లో భాగంగా మరో హామీని అమలు చేసేందుకు కసరత్తు చేస్తోంది. ఉగాది నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించేందుకు ప్రభుత్వం సూత్రప్రాయంగా నిర్ణయించింది. ఈ అంశంపై ఉన్నతాధికారులు, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డితో ఇవాళ సీఎం చంద్రబాబు చర్చించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో ఈ పథకంలో మరికొన్ని అంశాలపై అధ్యయనం చేసి వీలైనంత త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇప్పటికే మహిళల ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలు సాధ్యాసాధ్యాలపై పలు మార్లు చర్చలు నిర్వహించిన సీఎం చంద్రబాబు అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. అయితే ఈ పథకం అమలు చేస్తున్న కర్నాటక, తెలంగాణ, ఢిల్లీలో అమలు విధానంపై పలు అనుమానాలు ఉండటంతో వాటిని నివృత్తి చేసుకుని రావాలని సీఎం చంద్రబాబు కోరినట్లు తెలుస్తోంది. అయితే ఉగాది నుంచి అమలుకు మాత్రం సిద్ధం కావాలని చంద్రబాబు ఇవాళ అధికారులకు తేల్చిచెప్పేశారు. దీంతో అధికారులు ఆ లోపు ఇతర రాష్ట్రాల రిపోర్టు తీసుకుని చంద్రబాబుకు అందించనున్నారు. ఆ తర్వాత ప్రభుత్వం దీనిపై ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాల సంఖ్య తక్కువగానే ఉంది. గతంలో వైసీపీ అమలు చేసిన పలు పథకాలకు కూటమి సర్కార్ ఇప్పటికే మంగళం పాడేసింది. ఈ నేపథ్యంలో మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు పెద్దగా ఇబ్బందులు ఉండకపోవచ్చని భావిస్తోంది. అందుకే ఉగాది నుంచి ఈ పథకం అమలుకు సిద్ధం కావాలని అధికారులకు చంద్రబాబు ధీమాగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.

## పేర్ని నాని సతీమణికి భారీ ఊరట..!



అమరావతి: ఏపీలో వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని సతీమణి పేర్ని జయసుధకు ఇవాళ ఊరట లభించింది. మచిలీపట్నంలో రేషన్ బియ్యం మిస్సింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆమెకు ఇవాళ స్థానిక కోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పేర్ని జయసుధ అరెస్టుకు ఓ మంత్రి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆమె భర్త పేర్ని నాని తాజాగా ఆరోపణలు చేసిన నేపథ్యంలో బెయిల్ మంజూరు ఆమెకు ఊరటనిచ్చింది. మచిలీపట్నంలో పేర్ని జయసుధకు చెందిన గోడౌన్ లో పౌరసరఫరాల శాఖ నిల్వ చేసిన రేషన్ బియ్యంలో 378 మెట్రిక్ టన్నుల మేర మాయమైనట్లు అధికారులు గుర్తించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టర్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలు పరిష్కారవేదికలో వచ్చిన అర్జీలపై అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను పరిష్కరించడానికి రెవెన్యూ డివిజన్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ప్రభుత్వ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 2107 మంది హౌస్ హోల్డ్ సర్వేలో విడిగా నమోదయున్నారని కలెక్టర్ అన్నారు. ఎక్కువ శాతం మంది విద్యాశాఖలో వారి కుటుంబ సభ్యులను విడిగా సర్వేలో నమోదు చేసుకున్నారని అని చెప్పారు. హౌస్ హోల్డ్ సర్వే డేటాలో ఉద్యోగస్తుల కుటుంబ సభ్యుల పేర్లను మ్యాపింగ్ చేయాలని ఆయన చెప్పారు. మిస్సింగ్ హౌస్ హోల్డ్ డేటా అమృతలూరు, కొల్లూరు, రేపల్లె , నగరం, బట్టిప్రోలు , చీరాల, జే.పంగులూరు, కర్లపాలెం, బాపట్ల, పి.వి పాలెం, మండలాల్లో డేటా నమోదు చేయాలన్నారు. ప్రాథమిక సహకార సంఘాల డేటాను వెబ్సైట్ లో అప్లోడ్ చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజా సమస్యలపై పత్రికల్లో వచ్చిన వార్తలకు తీసుకున్న చర్యలపై నివేదికలను ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు. కొల్లూరు మండలం లోని లంక గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు సౌకర్యాలు లేవని ప్రజలుజిల్లా కలెక్టర్ కు అర్జీలు ఇచ్చారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాపంచాయతీ అధికారి, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఇంజనీర్లు పరిశీలించి సంబంధిత పనులు చేపడానికి అవసరమైన ప్రతిపాదన తయారు చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమం పై అవగాహన తెలియజేసే వాల్ పోస్టర్లను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, బాపట్ల రెవిన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ, డి .ఆర్ .డి. ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలి

### మద్యం సేవించి వాహనాలను నడిపినా, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినా ఉపేక్షించబోము

### అల్లర్లు సృష్టించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కఠిన చర్యలు తప్పవు

### సైలెన్సర్ లేకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేస్తాం

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: సైలెన్సర్ లేకుండా తీవ్రమైన రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బందికరంగా ద్విచక్ర వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ గారు ప్రజలను హెచ్చరించారు. డిసెంబర్ 31న రాత్రి జరుపుకొనే నూతన సంవత్సర వేడుకలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకొనేందుకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ డిసెంబర్ 30న సోమవారం జిల్లా ఎస్పీ పత్రిక ప్రకటన విడుదల చేసినారు.

-ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

-ట్రిపుల్ రైడింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్ చేయవద్దని యువతకు సూచించారు.

-మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన, మైనర్లు వాహనాలు నడిపిన, అతివేగంగా నిర్లక్ష్యంగా, రణగొణ ధ్వనులు సృష్టిస్తూ వాహనాలు నడిపిన వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామన్నారు.

-బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిని ఉపేక్షించేది లేదన్నారు. వారిపై కేసులు నమోదు చేసి సంబంధిత కోర్టులలో హాజరుపరిచి భారీ మొత్తంలో జరిమానా విధించేవిధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

-గుంపులు, గుంపులుగా తిరుగుతూ ఇతరులను ఇబ్బందులకు గురిచేసే విధంగా వ్యవహరించినా, మహిళలు, యువతులను



వేధించినా, ఈవ్ టీజింగుకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవన్నారు.

-బహిరంగ పార్టీలు నిర్వహించడం, నృత్యాలు చేయడం, పరిమితికి మించిన ధ్వనితో డీజేలు ఏర్పాటు చేయడం, బాణాసంచా కాలుస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

- ప్రభుత్వం నిర్దేశించిన సమయం వరకు మాత్రమే మద్యం విక్రయాలు జరపాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఆయా మద్యం దుకాణాలు, బార్లపైన చర్యలు తీసుకుంటామన్నారు.

-నూతన సంవత్సర వేడుకల పేరుతో డిసెంబరు 31న అర్ధ రాత్రి ఒంటి గంట తరువాత ప్రజలెవ్వరూ రహదారులపై, వీధులలో తిరగరాదన్నారు.

-ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలలో భాగంగా డిసెంబర్ 31 రాత్రి పోలీస్ అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు.

-ముఖ్యమైన కూడళ్లలో పికెట్స్ ఏర్పాటు చేసుకొని వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

- పోలీస్ శాఖ ఆదేశాలను పెడచెవిన పెట్టి చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని, అటువంటి వారి పై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- ముఖ్యంగా యువతపై కేసులు నమోదైతే భవిష్యత్‌లో ప్రభుత్వ, ప్రవేటు ఉద్యోగాలలో చేరాలంటే ఇబ్బందులు ఎదురవుతాయని గ్రహించాలన్నారు.

- యువత చట్టాన్ని ఉల్లంఘించి నమోదైన కేసులతో నూతన సంవత్సరంలో అడుగు పెడతారో (లేదా) నూతన సంతోషంతో కొత్తగా ఎంచుకున్న ఆశయాలను ఛేదించాలనే లక్ష్యంతో అడుగుపెడతారో అనేది దృష్టిలో ఉంచుకొని వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

- ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరిస్తూ ప్రశాంత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకోవాలని ఎస్పీ తెలిపారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఇప్పటికీ పనులు ప్రారంభించని ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయండి: జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: రహదారులపై ప్రజలు సురక్షితంగా ప్రయాణించడం ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. రహదారులపై గుంతలు పూడ్చే కార్యక్రమంపై రోడ్లు, భవనాలుశాఖ అధికారులు, గుత్తేదారులతో సోమవారం స్థానిక కలెక్టర్ చాంబర్లో ఆయన సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ప్రధాన రహదారుల



మరమ్మతులు, గుంతలు పూడ్చే ప్రక్రియ గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు నిత్యాదారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే పనులు ప్రారంభం కానీ ఏజెన్సీలకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. జనవరి 15వ తేదీలోగా పనులు పూర్తి కాకపోతే నోటీసులు ఇవ్వాలన్నారు. కంకర తరలించే సమయంలో మైన్స్ అధికారులు పన్ను వసూలు చేస్తున్నారని, తదుపరి ఆర్ అండ్ బి అధికారులకు అదే వాహనానికి పన్నులు చెల్లించాల్సి వస్తుందని గుత్తేదారులు కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన కలెక్టర్ రాష్ట్ర ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. సమస్యను తక్షణమే పరిష్కరిస్తున్న నేపథ్యంలో జనవరి 30వ తేదీ నాటికి పూర్తిచేయాలని ఆదేశించారు. అప్పటికి చేయకపోతే గుత్తేదారుల ఒప్పందాలు పూర్తిగా రద్దు చేయాలని స్పష్టం చేశారు. పాత పద్ధతిలో మాదిరిగా పనిచేస్తే సహించేది లేదన్నారు. బాపట్ల జిల్లాలోని రాష్ట్రీయ రహదారులపై 22 పనులు మంజూరు కాగా, 159 కిలోమీటర్ల మేర పనులు చేపట్టాల్సి ఉందన్నారు. ఇందు కొరకు రూ.5.35 కోట్ల నిధులు వచ్చాయన్నారు. కేవలం 73 కిలోమీటర్ల మేర 9 పనులు మాత్రమే పూర్తయ్యాయన్నారు. జిల్లాలోని ప్రధాన రహదారులపై మొత్తం 584 కిలోమీటర్ల మేర మరమత్తులు చేపట్టాల్సి అండగా 101 పనులుగా విభజించినట్లు తెలిపారు. ఇందు కొరకు రూ.27.92 కోట్లు నిధులు



వచ్చాయన్నారు. ఒప్పందాల గడువు సమీపిస్తున్నప్పటికీ ప్రస్తుతం 224 కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేయడంపై ఆరా తీశారు. నిధులు పుష్కలంగా ఇచ్చినప్పటికీ పనులు జరగక పోవడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఒప్పందాల మేరకు పనులు వేగంగా పూర్తి చేయాలని, జాప్యం చేస్తే సహించేది లేదన్నారు. ప్రజల నుంచి అసంతృప్తి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రహదారులు భవనాల శాఖ ఎస్ఈ వి శ్రీనివాసరావు, డి ఈలు, గుత్తేదారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్ లకు వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు వారి సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకుని, వ్రాతపూర్వకమైన అర్జీలను అందజేసినారు. వారి సమస్యలను విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరితగతన అర్జీలను పరిష్కరించాలని ఆదేశించారు. భువివాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు వంటి పలు సమస్యలపై 40 మంది తమ అర్జీలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో త్వరితగతిన విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరిస్తామన్నారు. పోలీస్ స్టేషన్లకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే పిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, సహృదయ భావనతో ఫిర్యాదుదారుల సమస్యలను అడిగి తెలుసుకొని వాటిపై చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# నేడే పెన్షన్ పండుగ.. : వేగేశన నరేంద్ర వర్మ రాజు

రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఎన్టీఆర్ పెన్షన్ విధానాన్ని ఒకరోజు ముందుగానే పెన్షన్ దారులకు అందజేయటం కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యపడుతుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ఈ సందర్భంగా వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఒకరోజు ముందే పెన్షన్ల పండుగ వాతావరణం రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సరం కావడంతో డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 31వ తేదీ మంగళవారం ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం 6 గంటలలోపు అధికారయంత్రంగం తో పాటు వార్డులలో వార్డు ప్రెసిడెంట్లు పంచాయతీలలో పంచాయతీ ప్రెసిడెంట్లు పెన్షన్ లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పెన్షన్ అందజేయాలని, అందజేసిన ఆ చిత్రాలను పార్టీ కార్యాలయాలకు సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని తెలియజేశారు. ఈ పండుగ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



# 'తెలుగుతల్లికి జలహారతి'... భారీ ప్రాజెక్టు పేరు ప్రకటించిన సీఎం చంద్రబాబు

అమరావతి: ఏపీ ప్రభుత్వం భారీ ఎత్తున తీసుకువస్తున్న గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాజెక్టు పేరును ప్రకటించారు. 'తెలుగుతల్లికి జలహారతి' అని ప్రాజెక్టు పేరు వెల్లడించారు. ప్రాజెక్టు గురించి చెబుతూ, రాయలసీమకు నీళ్లు ఇవ్వగలిగితే రతనాల సీమ అవుతుందని అన్నారు. రాయలసీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తరచుగా కరవు బారినపడుతున్నాయని వివరించారు. పరీవాహక ప్రాంతాల్లోని రాష్ట్రాల నీటి వినియోగం కారణంగా... కృష్ణా నదిలో తగినంత నీటి లభ్యత ఉండడం లేదని వివరించారు. ఒక్క గోదావరి నదిలో మాత్రమే ఆశించిన మేర జలాలు అందుబాటులో ఉంటున్నాయని చంద్రబాబు తెలిపారు. గోదావరి నీటిని మళ్లించలగితే రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీరు అందించవచ్చని పేర్కొన్నారు. నదులు అనుసంధానం చేయగలిగితే రాష్ట్ర వ్యవసాయ రంగానికి నీటి కొరత



అనే మాట వినిపించదని స్పష్టం చేశారు. గోదావరి నుంచి కనీసం 300 టీఎంసీల నీటిని కృష్ణా నదికి తీసుకురావడం... కృష్ణా పశ్చిమ, తూర్పు డెల్టాలకు నీళ్లు ఇచ్చిన తర్వాత ఇక్కడ్నించి బనకచర్లకు నీటిని తీసుకువెళ్లడం ఈ ప్రాజెక్టులో ప్రధానమైన అంశం. ఇది మూడు దశల్లో ఉంటుంది. దీనిద్వారా వెలుగొండ ఆయకట్టు కూడా కవర్ అవుతుంది. నాగార్జునసాగర్ కుడి కాలువపై బొల్లాపల్లి ప్రాజెక్టు వస్తుంది... ఆ తర్వాత వెలుగొండ ప్రాజెక్టు... అక్కడ్నించి బనకచర్ల ప్రాజెక్టుకు నీళ్లు వెళతాయి. నల్లమల అడవులను కొంతమేర నరికి టన్నెల్ ఏర్పాటు చేసిన బనకచర్లకు నీళ్లు తీసుకువెళతాం. ఇదంతా జరిగితే నదుల అనుసంధానం పూర్తవుతుంది. ఈ నదుల అనుసంధానం ప్రక్రియలో ఇవే కాకుండా మరికొన్ని ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే శ్రీకాకుళ, విజయనగరం, విశాఖ, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, కర్నూలు జిల్లా కొన్ని భాగాలు, నెల్లూరు, కడప, అనంతపురం... ఇలా రాష్ట్రమంతా అనుసంధానమై అదనపు ఆయకట్టు కూడా వస్తుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఈ ప్రాజెక్టు ఏపీకి ఒక గేమ్ చేంజర్. అందుకే దీనిపేరు కూడా తెలుగుతల్లికి జలహారతి అని నామకరణం చేశాం. అంటే మనం సమర్పించుకోవడం. కన్నతల్లికి రుణం తీర్చుకోవడం అనే అర్థంలో ఈ పేరు పెట్టాం. ప్రధాని మోదీకి ఈ ప్రాజెక్టు నివేదికను పంపిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు.

# ఎన్నికల హామీ ప్రకటించిన అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ : త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ తిరిగి విజయం సాధిస్తే దేవాలయాల పూజారులు, గురుద్వారాల గ్రంథి లకు నెలకు రూ.18 వేల వేత్తనాన్ని చెల్లిస్తామని ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటిం చారు. ఈమేరకు సోమ వారం మీడియాతో మాట్లాడిన ఆయన మరో ఎన్నికల హామీని ఆయన వెల్లడి ంచారు ."పురోహితులు, గ్రంథిలు మన మతప రమైన ఆచారాలకు సంరక్షకులుగా కొనసాగు తున్నారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తు న్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోలేదు. అందుకే మేము మళ్లీ అధికారంలోకి వస్తే నెలనెలా రూ.18,000 జీతం చెల్లిస్తాం. ఈ పథకానికి సంబ ంధించిన రిజిస్ట్రేషన్ (మంగళవారం) నుంచి ప్రారం భమవుతుంది. హనుమాన్ ఆలయ ంలో నేనే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభి స్తాను" అని కేజ్రీవాల్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని బీజేపీని తాను అభ్యర్థిస్తున్నానని, ఈ ప్రక్రియను అడ్డగిస్తే పాపం చేసినట్లే అవుతుందని కేజ్రీవాల్ హెచ్చరించారు. పూజారులు, గ్రంథిలు మన దేవుళ్లకు వారధిగా ఉంటున్నారని కొనియాడారు.

# ట్రెజరర్ గా గెలుపొందిన కోట బ్రహ్మయ్యకు ఘన సత్కారం



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన సొసైటీ ఎన్నికలలో ట్రెజరర్ గా గెలుపొందిన కోట బ్రహ్మయ్యను ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణం లోని బులియన్ జ్యువెలరీ, పోన్ బ్రోకర్స్ అసోసియేషన్ కార్యాలయంలో సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతిష్ఠను పెంచేలా తన బాధ్యతగా వ్యవహరిస్తానని అన్నారు . కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బొమ్మిశెట్టి హరినాధ మురళి, అధ్యక్షులు వెదురుపర్తి లక్షణమూర్తి, సెక్రెటరీ దొడ్డ రామకృష్ణ, ట్రెజరర్ నాలం నరేష్, జాయింట్ సెక్రెటరీ మొదడుగు నరేష్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు వైద్య పరీక్షలు ఒకే చోట



రాయల్ జర్నలిజం (బాపట్ల) డిసెంబర్ 30: ఎన్టీఆర్ భరోసా కి దివ్యాంగులకు ఇచ్చేటువంటి సర్టిఫికెట్లను గుంటూరు జిజిహెచ్ లో సుశ్రిత హాలు నందు వైద్య పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తారని జిల్లా వైద్యశాఖ అధికారిని ఎస్ విజయమ్మ అన్నారు. గతంలో వివిధ విభాగాల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా ఒకే చోట ఒకే చోట వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. బుధవారం ఆర్థో, న్యూరో సర్జరీ న్యూరాలజీ పరీక్షలు చేస్తారని, శుక్రవారం కిడ్నీకి సంబంధించిన పరీక్షలు, శనివారం లివర్ మార్పిడి కి సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కావున బాపట్ల జిల్లాకు సంబంధించిన సంబంధిత బాధితులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పెండింగ్ పనులుత్వరగా పూర్తి చేయాలి - ధ్వమిడి విజయలక్ష్మి




రాయల్ జర్నలిజం (రేపల్లె) డిసెంబర్ 30: రేపల్లె మండల గ్రామాల్లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు క్రింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని దోమ పిడి విజయలక్ష్మి అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ ఏడో విడత ప్రజా వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో గ్రామాల్లోని పనులను పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీడి సువార్త,ఎంపీడీవో శోభారాణి, డి విపో శోభన్ బాబు, ఎంజిఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం దినపత్రిక ROYAL JOURNALISM

# జగ్గంపేటఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నా క్యాంటీన్‌లో అన్నదానం

కాకినాడ రాయల్ జర్నలిజ): జిల్లా జగ్గంపేట డిసెంబర్ 30: స్థానిక కాకినాడ రోడ్డు లోపల ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నేతృత్వంలో ప్రతి సోమవారం అన్నా క్యాంటీన్ ఏర్పాటుచేసి దాతల సహకారంతో పేదలకు ఉచితంగా భోజనం అందిస్తున్నారు. ఈ సోమవారం గోకవరం మండలం గోకవరం గ్రామానికి చెందిన గోకవరం మాజీ సొసైటీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు వల్లి దేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ కు వారి కుమారుడు డాక్టర్ గాజింగం సాయి హాజరై పేదలకు ఉచిత భోజనం అందించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయలకే భోజనం అందించేదని గత వైసిపి ప్రభుత్వం రద్దు చేస్తే మళ్లీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసిందని జగ్గంపేటలో ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసి పేదల ఉచితంగా భోజనం అందిస్తున్నారని ఈవారం గా జింగం సత్తిబాబు వల్లిదేవి దంపతుల ఆర్థిక సహాయంతో ఈ అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, కాకినాడ జిల్లా భారతీయ ధర్మ పరిషత్ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దాడ వెంకన్న దొర, కర్రి శివ, వేములకొండ జోగారావు, దాపర్తి సీతారామయ్య, యల్లమిల్లి సీఎం, దేగల సత్తిబాబు, కంటే ఉదయ భాస్కర్ చౌదరి, సాంబత్తుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల బాదుడు జగన్ దే...

- విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డూరం..
- రూరల్ లో 53 వేల సభ్యత్వాలతో జిల్లా ఫస్ట్.. కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి"



కాకినాడ రూరల్ రాయల్ జర్నలిజ: జగన్ అవినీతి వలనే రాష్ట్రంలో విద్యుత్ భారాలు అని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. కో ఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే అనంత లక్ష్మి లు తమ శ్రేణులతో కలిసి ఇంద్రపాలెం గ్రామంలో పిల్లి అనంత లక్ష్మి సత్యనారాయణ మూర్తి కల్యాణ మండపం లో తెదేపా సభ్యత్వ నమోదు శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..వైయస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు పదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ. 32,166 కోట్ల అదనపు భారం మోపారని అన్నారు.అప్పుడు పెంచిన చార్జీలే ఇప్పుడు అమలు అవుతున్నాయన్నారు.విద్యుత్ రంగం పై రూ. లక్ష 30వేల కోట్లకు పైగా భారాన్ని మోపిన మాజీ సీఎం జగన్ రెడ్డి వినయోగదారునిపై ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతినెలా అదనపు వసూలు చేసారని వివరించారు. విద్యుత్ చార్జీలు పెంచిన వారే నిరసనలు చేయడం విడ్డురంగా ఉందని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విద్యుత్ సంస్థలపై రూ. 49,596 కోట్లు అప్పులు పెరిగాయని, విద్యుత్ వినియోగదారులపై రూ. 32,166 కోట్ల అదనపు భారం పడిందన్నారు. జెన్కో విద్యుత్ ప్లాంట్ లలో విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడానికి విజయ సాయి రెడ్డి సరఫరా చేసిన నాసిరకం బొగ్గే ప్రధాన కారణమని అన్నారు.పెరిగిన విద్యుత్ ఛార్జీలకు అప్పట్లో రాష్ట్ర ప్రజలు మొత్తం రోడ్లపైకి వచ్చి నిరసన చేశారని ఇప్పుడు వైసీపీ నేతలు రాజకీయం చేసేందుకే నిరసనబాట పట్టారని అన్నారు. ప్రజలపై చంద్రబాబుతో అదనపు భారం మోపడం లేదన్నారు. జగన్ ఎన్ని డ్రామాలు ఆడినా, ఎన్ని నిరసనలు చేపట్టిన ప్రజల మద్దతు ఉండబోదని స్పష్టం చేశారు. ఇది మంచి ప్రభుత్వం అని ప్రజలు నమ్మినందు వల్లే నవంబర్ 26న నారా లోకేష్ చేపట్టిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించిందని కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 53 వేల సభ్యత్వాలు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. 40 వేలకు పైగా క్రొత్త సభ్యత్వాలు నమోదు అయ్యాయని,13వేల సభ్యత్వాలు రెన్యూవల్ చేయించుకున్నారని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చంద్రబాబు పాలన కొనసాగుతుందని, దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనన్ని సభ్యత్వాలు తెలుగుదేశం పార్టీ నమోదు చేసిందని అందుకు నిదర్శనమే రాష్ట్రంలో 90 లక్షలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి




కాకినాడ, డిసెంబర్ 30 రాయల్ జర్నలిజడయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీల పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికికమిషనర్ భావన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 8 మంది డయల్ యువర్ కమిషనర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా 28 సమస్యలపై అర్జీలు అందాయి. వాటిపై కమిషనర్ భావన సానుకూలంగా స్పందించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్లైన్లో పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, కార్పొరేషన్ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మేనేజర్ సత్యనారాయణ, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# తనపై చేసిన ఆరోపణలను ఖండించిన ఎమ్మెల్సీ తోట




మండపేటరాయల్ జర్నలిజఇప్పుడు, గతం లో తనకు మద్యం వ్యాపారాల్లో వాటా వున్నట్లు నిరూపించాలని జిల్లా వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు, మండపేట నియోజక వర్గం వైసిపి ఇన్ ఛార్జ్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు సవాల్ చేశారు.మండపేట వైసిపి కార్యలయం లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళ తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా తనకు మద్యం వ్యాపారం లో వాటాలు వున్నాయని ఎమ్మెల్యే చెప్పడం సిగ్గుచేటన్నారు. మండపేట లో మద్యం దుకాణాలు లాటరీ లో వస్తె ఆయా దుకాణాల్లో ఎమ్మెల్యే పావలా వాటా తీసుకున్నారని ఆరోపించారు. తన వాటా పెట్టుబడి గా ఒక్కో షాపు కు రూ 10 లక్షలు పంపారని విమర్శించారు. కాకుంటే బెల్ట్ షాపులను ఎందుకు ప్రోత్సహిస్తున్నారని నిలదీశారు. అక్కడ అసెంబ్లీ లో చంద్ర బాబు బెల్ట్ షాప్ ఏర్పాటు చేస్తే బెల్ట్ తీస్తానని చెప్పారని ఇక్కడ గ్రామంలో నాలుగేసి బెల్ట్ షాపులు లేవా అంటూ నిలదీశారు. ఇదంతా చంద్రబాబు కు తెలిసే జరుగుతుందా అంటూ ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు పెంపు పై తాము ప్రతిపక్షం గా ఆందోళన చేస్తే దీన్ని అటు తిప్పి ఇటు తిప్పి జగన్ వల్లే పెరిగాయని ఏడుపు ఎందుకు అని దుయ్యబట్టారు. ఇపుడు జగన్ అధికారం లో లేరని అధికారం లో వున్న కూటమి విద్యుత్ చార్జీలు పెంచలేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆడలేక మద్దెల దరువు ఛందనా ఎమ్మెల్యే వేగుళ్ళ తిరు వుందని దుమ్మెత్తి పోశారు. ఇసుక పాలసి లో ఉచితంగా ఇస్తామని చంద్ర బాబు చెప్పారని ఏక్కడ ఉచితమని ప్రశ్నించారు. కపిలేశ్వరపురం ర్యాంపు లో జియో టాగ్ చేసిన చోట గోదావరి నీరు ఉంటే, వేరే చోట తవ్వి స్టాక్ పొస్తున్నారని ఆరోపించారు. రాత్రి పగలు తేడా లేకుండా లెఫ్ట్ లో వేలాది లారీలు ఇసుక దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. దీంట్లో ఎమ్మెల్యే అనుచరుడు ముఖ్య భూమిక పోషించారన్నారు. ఇసుక లో ఎమ్మెల్యే దోపిడీ కి అడ్డు అదుపు లేదని విమర్శించారు.తను ఇసుక దోపిడీ చేశానని అంటున్నారని మండిపడ్డారు. తను ప్రజలకు ఇష్టమైన పార్టీ లో ఉంటానని గతంలో చెప్పానని ఇపుడు అదే మాట చెబుతున్నానని పేర్కొన్నారు. తనే పార్టీ లో ఉంటే ఆయనకు ఎందుకని ప్రశ్నించారు. తను గతంలో రామచంద్రపురం లో ఎమ్మెల్యే గా చేసిన సమయం లో మద్యం దుకాణాలు ల్లో వాటా వున్నట్లు రుజువు చేయాలని సవాల్ చేశారు. తను ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. గత ప్రభుత్వం లో మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్వహించిందన్న విషయం గుర్తు చేశారు. వూరు కు దూరంగా మద్యం దుకాణాలు వుండేవని చెప్పారు. ఇపుడు ప్రతి వీధిలో గుడి బడి చర్చి అనే తేడా లేకుండా షాపులు పెట్టారని చెప్పారు. మండపేట మునిసిపల్ కార్యలయం పక్కనే షాపు, బెల్ట్ షాపులు ఏర్పాటు చేసిన దుస్థితి వుందన్నారు.ఇచ్చిన హామీలు అమలు చేయక పొగా వ్యక్తి గత ఆరోపణలకు దిగడం సరికాదన్నారు. ఇప్పటికే తాను జిల్లా కలెక్టర్ కు ఇసుక దోపిడీ పై ఫిర్యాదు చేశానని చెప్పారు. మరో రెండు రోజుల్లో ఇసుక అక్రమాలపై కపిలేశ్వరపురం ర్యాంపు వద్ద నిరసన చేసి అక్రమాలను అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఈ సమావేశం లో వైసిపి నాయకులు రెడ్డి రాధా కృష్ణ, వైసిపి టౌన్ కన్వీనర్ ముమ్మిడి వరపు బాపిరాజు, పోతంశెట్టి ప్రసాద్, శిరిపురపు శ్రీనివాస్, పిల్లి శ్రీనివాస్, పోలమాల సత్తిబాబు, శెట్టి నాగేశ్వరావు,పిల్లా వీరబాబు మరిశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ




మండపేట( రాయల్ జర్నలిజ) మండపేట ఎస్ ఎస్ వి వి మున్సిపల్ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ చేశారు. యూటీఎఫ్ ఆద్వర్యంలో ముద్రించినరు5వేలు విలువ గల ఎస్ ఎస్ సి మోడల్ టెస్ట్ పేపర్స్ ను పాఠశాల ఉపాధ్యాయులు యు టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కొవ్వూరి గోపాలకృష్ణారెడ్డి వారి తల్లిదండ్రులు దివంగత కొవ్వూరి సత్యనారాయణరెడ్డి సుభద్రమ్మల జ్ఞాపకార్థం బహుకరించినారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని జి లత అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధులుగా మండపేట మండల విద్యాశాఖాధికారి నాయుడు రామచంద్ర రావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వై ప్రసాద రావు వై వెంకట్రావు బి నారాయణరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి నాయుడు రామచంద్ర రావు మాట్లాడుతూ యూటీఎఫ్ టెస్ట్ పేపర్స్ మెరిట్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మంచి స్కోర్ సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.సి, డి గ్రేడ్ విద్యార్థులు మంచి మార్కులతో పాస్ అవ్వడానికి ఉపకరిస్తాయని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఐఐఐటి లో సీట్లు సాధించాలని కోరారు. అవకాశాలు అంది పుచ్చుకొని మరింత ఉన్నత చదువులు చదివి వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా గోపాలకృష్ణారెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పుస్తకాలను బహూకరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం కూడా ఇచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ టెస్ట్ పేపర్ ను చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. గత సంవత్సరం కంటే మంచి ఫలితాలు సాధించాలని కోరారు.

# కోడి పందాలపై పోలీసుల దాడి..



సీతానగరంరాయల్ జర్నలిజ మండలంలో కొన్ని రోజులుగా గుడ్డు చప్పుడు కాకుండా కోడి పందాలు నిర్వహిస్తున్నారు .అనే సమాచారం మేరకు సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నల్లగొండ గ్రామ శివారులో ఎస్సే రామ్ కుమార్ ఆదివారం తన సిబ్బందితో గ్రామ శివారులో కోడిపందాలు నిర్వాహకుల పై అకస్మిక దాడులు నిర్వహించగా ఐదుగురిని, అదుపులో తీసుకొని 6700 నగదు ,ఎనిమిది ద్విచక్ర వాహనాలను, మొబైల్ ఫోన్ను స్వాధీనం చేసుకున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాంమ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు పేకాట కోడిపందాలు ఎక్కడ జరిగిన ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు అలాగే అసాంఘిక కార్యక్రమాలు పాల్పడితే ఎస్ పి ఆదేశాల మేరకు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కాకినాడ జిల్లాలో భద్రతకు అధిక ప్రాధాన్యత

## ఎస్పీ విక్రాంత్ పాటిల్



కాకినాడ, డిసెంబర్ 30 రాయల్ జర్నలిజ జిల్లాలో ఉన్న ప్రజల భద్రతకు, వారి రక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు. ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడం మంచి శుభ పరిణామని ఆయన చెప్పారు. సోమవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో కాకినాడ జిల్లా పోలీస్ పనితీరు, చేపట్టిన అంశాలు, కేసుల వివరాల వార్షిక ప్రణాళికను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోక్సో చట్టంపై అవగాహన ఇచ్చామని అలాగే జిల్లాలోని పాఠశాలల్లో గుడ్, బ్యాడ్ టచ్ వంటి వాటిపై వివరించామన్నారు. జిల్లాలో మహిళా రక్షణకు 35 టీములు 1లక్షా 26 వేల మందికి పైగా అవగాహన చేసామన్నారు. ఎస్సీ ఎస్టీలు పై 2023లో 52 కేసులు నమోదవ్వగా ఈ ఏడాది 65 కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేసామన్నారు. గతేడాది జరిగిన ఆయా రోడ్డు ప్రమాదాల్లో 36 మంది మరణించగా ఈ ఏడాది 295 మంది మృతి చెందారన్నారు. ప్రమాదానికి కారణమైన చోట రక్షణ చర్యలు తీసుకున్నామని అక్కడ ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 2023లో తాగి వాహనం నడిపిన 5805 మందికి అపరాధ రుసుం విధించగా ఈ ఏడాది 7879 మందికి అపరాధ రుసుము విధించామన్నారు. సైబర్ క్రైమ్ ద్వారా 2023లో 8.32 కోట్లు నష్టం పోగా ఈ ఏడాది 26.57 కోట్లను పోగొట్టుకున్నారన్నారు. గంజాయి, డ్రగ్స్ కేసులకు సంబంధించి 1337 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని 87 మందిని అరెస్ట్ చేసి వీటి జోలికి పోకుండా విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి స్టేషన్కి ఒక డ్రోన్ కెమెరా ఏర్పాటు చేయాలనుకుంటున్నామని వెల్లడించారు. అపార్ట్మెంట్ యజమానులు సీసీ కెమెరాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకోవాలని తద్వారా దొంగతనాలు, నేరాలు నిరోధానికి ఎంతో కీలకమవుతాయన్నారు. రానున్న నూతన సంవత్సర వేడుకలకు యువత మద్యం ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి ఆనందంగా వేడుకలు చేసుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆకాంక్షించారు.

# పిజిఆర్ఎస్‌లో అందిన సమస్యలపై సత్వర పరిష్కారం..



ఏలూరు,రాయల్ జర్నలిజండిసెంబర్ 30 : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (మీకోసంలో) అందిన అర్జీల పరిష్కారం జవాబుదారీతనంతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో అర్జీదారుల నుంచి 207 ధరఖాస్తులు స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిప్యూటీ కలెక్టర్లు, కె. భాస్కరరావు, ఎం. ముక్కంటి లతో కలిసి ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు పిజిఆర్ఎస్ లో సమర్పించే అర్జీలకు సత్వర పరిష్కార దిశగా పనిచేయడం అత్యంత ప్రధానమన్నారు. అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు విచారణ చేపట్టి నిర్ధేశించిన సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఫిర్యాదుదారులు విజ్ఞప్తులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన భాద్యత అధికారులపై ఉందన్నారు.

**అందిన అర్జీల్లో కొన్ని... :** చింతలపూడి మండలం రేచర్ల గ్రామానికి చెందిన యం. లలిత సూర్యపద్మావతి అర్జీనిస్తూ ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘంలో తీసుకున్న మార్ట్ గేజ్ లోనును తీర్చివేశామని, అయితే ఈసి తీసుకున్నప్పుడు అందులో లోను చెల్లించవల సియున్నట్లు ఉందన్నారు. కావున ఈవిషయంపై విచారణ జరిపి లోన్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీచేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దెందులూరు మండలం కొత్తగూడెంకు చెందిన మాగుంట నాగేంద్రప్రసాద్ అర్జీనిస్తూ 22ఎ నిషేధిత జాబితాలోఉన్న తమ భూమిని సదరు జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏలూరు రూరల్ మండలం కొమడవోలుకు చెందిన గుండిగుంట రక్మిణీదేవి అర్జీనిస్తూ తమ భూమికి సంబందించిన పట్టాదారు పాస్ పుస్తకం వన్ బి అడంగుళ్ లు ఆన్ లైన్లో నమోదు చేయాలని కోరారు. ఉంగుటూరు మండలం వెలమెల్లి గ్రామానికి చెందిన దండమూడి నాగేశ్వరరావు అర్జీనిస్తూ దుర్వినియోగమైన పంచాయితీ నిధులు విషయంపై విచారణ జరపాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత ఎంపిడివో జవహర్ బాబు పై దాడిని ఖండించిన దళిత సేన నేతలు



ఏలూరుసిటి, రాయల్ జర్నలిజం: అన్న మయ్య జిల్లా, గాలివీడు మండలం దళిత ఎంపిడివో జవహర్ బాబు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన దళిత సేన నేతలు జిల్లా దళిత సేన ముఖ్య నాయకుల సమావేశం చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలంలో సోమవారం దళిత సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ అధ్యక్షతన జరిగిన ఏలూరు జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో జరిగింది. ఈసందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువ రపు రవి ప్రకాష్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం ఇటీవల దళిత ఎంపిడివో జవ హర్ బాబు పై జరిగిన దాడిని దళిత సేన తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కావున జవహర్ బాబు పై దాడికి పాల్పడిన వారిని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు దళిత అధికారులపై జరగకుండా నిరోధించుటకు రాష్ట్ర ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకునే నిమిత్తం రాష్ట్ర పోలీస్ శాఖ కు తగు ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దళిత సేన ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి పింగుల ఈదియా, చింతలపూడి నియోజకవర్గ దళిత సేన మహిళా అధ్యక్షురాలు మోనూరిదేవమాత, లింగపాలెం మండల దళిత సేన బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్, లింగపాలెం మండల దళిత సేన ఎస్సీ సెల్ ఇంచార్జ్ పచ్చి గొల్ల ఉదయభాను, చింతలపూడి పట్టణ అధ్యక్షులు కార్తీక్ లింగపాలెం మండల గౌరవ అధ్యక్షులు మోహన్ రావు, ఎర్రంపల్లి గ్రామ అధ్యక్షులు నాగేశ్వరరావు, సింగ గూడెం గ్రామ ఎస్సీ సెల్అధ్యక్షులు శ్రీనివాసరావు, సింగ గూడెం బీసీ సెల్ అధ్యక్షులు చురవంచు రవీంద్ర, సింగగుడెం గ్రామ కార్యదర్శి పంతం గోపి పాల్గొన్నారు.

# స్వామినాయుడు, బి. భవానీ, రవికార్తీక్ లను అభినందించిన జిల్లా కలెక్టర్




ఏలూరు,రాయల్ జర్నలిజం డిసెంబర్ 30 : జాతీయ సౌత్ జోన్ స్విమ్మింగ్ పోటీల్లో ప్రతిభ కనబరచిన బలగ స్వామినాయుడును జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినంది ంచారు. విజయవాడ లో ఈనెల 27 నుండి 29 వరకు నిర్వహించిన 35వ జాతీయ సౌత్ జోన్ లో జిల్లాకు చెందిన బలగ స్వామినాయుడు 50 మీటర్ల బటర్ ఫ్లై విభాగం లో 3వ స్థానం లో నిలిచి బ్రాంజ్ మెడల్ ని కైవసం చేసుకున్నాడు. సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మంది రంలో డిఎస్ డివో బి. శ్రీనివాస రావు తో కలిసి స్వామినా యుడు జిల్లా కలెక్టర్ ను కలవగా ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి లు స్వామినాయుడును అభినందించి భవిష్యత్ మరిన్ని విజయాలు సాధేంచాలని చదువలోకూడా బాగా రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని అభినందించారు. అదే విధంగా బుడిగిన భవానీ, రవి కార్తీక్ 4ఐ200 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే విభాగం లోనూ 4ఐ100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే విభాగం లోనూ ఆంధ్రప్రదేశ్ టీమ్ 2వ స్థానం లో నిలిచి సిల్వర్ మెడల్ ను కైవసం చేసుకోవడం ప్రసంశనీయమన్నారు. ఈ సందర్బంలో స్వామినాయుడును నీకుఏమి కావాలని జిల్లా కలెక్టర్ అడగ్గా జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించేలా స్విమ్మింగ్ రేసింగ్ సూట్ అవసరమని తెలియజేయగా వెంటనే కలెక్టర్ స్పందిస్తూ స్విమ్మింగ్ రేస్ సూట్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భగా డిఎస్ డివో బి శ్రీనివాస రావు, కోచ్ బి.గణేష్ ను కూడా అభినందించారు.

# పేద స్వర్ణకారులను ఆదుకోవడమే ధ్యేయంగా పని చేస్తా

## స్వర్ణకార సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నాగు



ఏలూరు సిటి, రాయల్ జర్నలిజం : పేద స్వర్ణకారులను ఆదుకోవడమే ధ్యేయంగా తాము పని చేస్తామని ఏలూరు స్వర్ణకార సంఘం నూతన అధ్యక్షులుగా ఘన విజయం సాధించిన బొద్దూరి నాగభూషణం (నాగు) దృఢ సంకల్పంతో చెప్పారు. శనివారం జరిగిన ఎన్నికల్లో 485 ఓట్లకు గాను 330 ఓట్లు సాధించి నాగు ఘన విజయం సాధించారు. ఇదే ప్యానెల్ లో కార్యదర్శిగా పోటీ చేసిన చిట్టూరి త్రినాధ కోటి లింగేశ్వరరావు( త్రినాధ్) 270 ఓట్లు సాధించి గెలుపొం దారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఎన్నికలకు తాము మేనిఫెస్టో ను విడుదల చేసినట్లు చెప్పారు. మేనిఫెస్టోను తూచ తప్పకుండా అమలు చేయడానికి తాము కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ స్వర్ణకార సంఘం లోని పేద కుటుంబాలకు చెందిన ఇళ్లల్లో అమ్మాయిలకు పెళ్లి జరిగితే 10,116 రూపాయలను సంఘం తరఫున ఇవ్వడానికి హామీ ఇచ్చారు. దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే సంఘం తరఫున ఆరువేల రూపా యలను, 30 మందికి భోజనా లకు అయ్యే ఖర్చులను ఇస్తామని ప్రకటించారు. తమ సంఘం లోని పేద కుటుంబాల్లో చదు వుకునే విద్యార్థులకు ఒకటవ తరగతి నుంచి ఇంటర్ వరకు పుస్తకాలకు అయ్యే ఖర్చులను సంఘమే భరిస్తుందని చెప్పా రు. ముఖ్యంగా సంఘ ం తరపున చాటపర్రు రోడ్లో వంకినేని నగర్ లో కడుతున్న కళ్యాణ మండపం నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తామని చెప్పారు. ఇక్కడ 40 లక్షల రూపాయలతో క్రింది ఫ్లోర్ నిర్మాణం జరిగింది. మరో 40 లక్షలు ఖర్చు చేస్తే పైన ఫ్లోర్ కూడా పూర్తవుతుందన్నారు. రెడీమేడ్ ఆభరణాల తాకిడి ఎక్కువ అవడంతో తమ స్వర్ణకారులకు ఉపాధి లేకుండా పోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా ఆభరణాలు తయారు చేయడానికి, స్వర్ణకారులకు పని కల్పించడానికి జ్యువలరీ అండ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులతో మాట్లాడతామని చెప్పారు. అంతరించిపోతున్న తమ వృత్తిని కాపాడుకునే తరుణం ఆసన్నమైందని ఆయన చెప్పారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఆశీస్సులతో ఈ ఎన్నికల్లో పోటీ చేసి ఘనవిజయం సాధించానని చెప్పారు. ఆయన యువతకు మంచి ప్రాధాన్యం ఇస్తారని అన్నారు. తమ వృత్తిలో 50 ఏళ్లకే అందరికీ కంటి చూపు మందగిస్తుందని, ఆరోగ్యం పాడవుతుందని అన్నారు. 50 ఏళ్లకే తెలుగుదేశం ప్రభుత్వం పింఛన్లను ఇస్తున్నందున తమ స్వర్ణకారులకు ప్రాధాన్యత నివ్వాలని ఎమ్మెల్యేను కోరనున్నట్లు ఆయన చెప్పారు. అలాగే పేద స్వర్ణకారులకు ఇళ్ల స్థలాలను ఇవ్వాలని ఎమ్మెల్యే చంటిని కూరనున్నట్లు బొద్దురి నాగభూషణం (నాగు) చెప్పారు.

# లైట్ వెయిట్ డైమండ్ షో ను ప్రారంబించిన నిత జైన్




ఏలూరు రాయల్ జర్నలిజం :మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో ను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ లో ప్రారంభించడం అభినందనీయమని ఏలూరు నగరపాలక సంస్థ కో ఆప్షన్ సభ్యురాలు నిత జైన్ తెలిపారు. మైన్ లైట్ వెయిట్ డైమండ్ షో ప్రదర్శన, అమ్మకాలను ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలరీ రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ఏలూరు షోరూమ్‌లో ఆదివారం నగరంలోని ప్రముఖ వజ్రాభ రణాల వినియోగదా రులతో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నీత జైన్ మాట్లాడుతూ విజయవాడ, హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి నగరాలకు వెళ్తే గాని దొరకని వజ్రాభరణాలు నేడు ఏలూరు నగరం లోనే అందుబాటులో ఉన్నా యన్నారు. జువెల్లరీస్‌లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆభరణాలు తయారు చేసి వినియోగదా రులకు అందించడం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రఖ్యకథ అన్నారు. వివాహాది శుభకార్యాలు కోసం బంగారం, వెండి, వజ్ర ఆభరణాలకు ప్రత్యేక గుర్తింపు ఈ షోరూమ్ కలిగి ఉందన్నారు. డైమండ్ అండ్ జువెల్లరీస్‌పై 25 శాతం ఫ్లాట్ డిస్కౌంట్, అలాగే బంగారు వెండి ఆభరణాల తయారీపై మేకింగ్ చార్జ్‌లపై ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తుందన్నారు. అనంతరం షోరూం మేనేజర్ సుహబ్ మాట్లాడుతూ తమ కస్టమర్లకు అందానికి సొగసును జోడించడానికి రూపొందించబడిన అందమైన మైన్ లైట్ వెయిట్ డైమండ్ శ్రేణిని ఈ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయడమైనదన్నారు. ఇవి రోజువారీ దుస్తులకు సైతం సరైన వన్నారు. తమ కస్టమర్ల సౌలభ్యం కోసం ఎప్పటికప్పుడు నూతన బంగారు ఆభరణాలతో పాటు వజ్రబర్ణాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. మారుతున్న కాలనుగుణంగా నూతన వజ్రాభరణాలు అందించడమే తమ షోరూం ప్రత్యేకత అన్నారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ఆర్గనైజర్స్ అమిన్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు...

# పదవీ విరమణ చేస్తున్న పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ కు సత్కారం

## కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..



ఏలూరు, డిశంబరు, 30రాయల్ జర్నలిజంవిలేకరి: విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా సేవలు అందించి ఈనెల 31న పదవీ విరమణ చేస్తున్న పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ డా. జి. నెహ్రూబాబును కలెక్టర్ వెట్రిసెల్వి అబినందించారు. సోమవారం స్ధానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా. జి. నెహ్రూబాబును జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డిలు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందించి అభినందించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా పశు పోషకులకు అందుబాటులో ఉంటూ పశువులకు అవసరమైన వైద్యసేవలు అందించడంతోపాటు పాడి పరిశ్రమ అభివృద్ధి, ఇతర సంక్షేమ కార్యక్రమాలు ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేశారన్నారు. వారి 39 సంవత్సరాల నిర్విరామ సేవలను తోటి అధికారులు స్పూర్తిగా తీసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, ఆర్ అండ్ బి ఎస్ఇ జాన్ మోషే, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, పదవీ విరమణ చేస్తున్న పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. జి. నెహ్రూబాబు విధి నిర్వహణలో అంకితభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు యం. ముక్కంటి, కె. భాస్కర్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలి

## ఎక్స్ ద్వారా మానవాళికి గొప్ప సందేశాన్ని ఇచ్చిన కొల్లేరు నేత రామరాజు



ఏలూరు సిటి,రాయల్ జర్నలిజం :నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ఆనందోత్స వాలతో జరుపుకోవాలని దేశ, రాష్ట్ర, జిల్లా ప్రజలకు కొల్లేరు నేత మోరు రామరాజు నూతన సంవత్సర ( 2025 ) శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరం సందర్భంగా రామరాజు ఎక్స్ ద్వారా మానవాళికి గొప్ప సందేశాన్ని ఇచ్చారు. మానవ మనుగడ కొరకు ప్రతి ఒక్కరు కూడా ఆయా ప్రపంచ దేశాల్లో ఉండేటువంటి కరెన్సీని సంపాదించాలి అనే ఉదేశ్యంతో మనం వివిధ వృత్తుల్లో నిమగ్నమై ఉంటాము... డబ్బు చాలా అవసరం ఈ ప్రపం చంలో... కానీ మనం గొప్పగా బ్రతకాలను కుంటే.. మన పిల్లలను గొప్పగా బ్రతికించాలనుకుంటే కొంతకాలానికి లేని వాళ్ళం అవుతాం...మనం జాగురూకతతో మన పిల్లలము, మనము ఉన్నంతలో లేని వాళ్లుగా బ్రతికితే కొంతకాలానికి ఉన్న వాళ్ళం అవుతాం ఈ సూక్తిని తప్పనిసరిగా అందరూ గమనించాలి అని రామరాజు సూచించారు. లేనిపోని ఆర్భాటాలకు పోయి అనేక రకమైనటువంటి క్రికెట్ పందాలకు, జూధాలకు, పేకాటలకు లోను కావద్దని, వాటికి అలవాటు పడద్దని అందువల్ల కొంతకాలానికి మనం లేని వాళ్ళం అయి పోతాం..... కుటుంబాలను కొంతకాలానికి వెనక్కి తీసుకెళ్లిన వాళ్ళం అవుతాం అది మంచి పద్ధతి కాదు అనిహితవు పలికారు. మనం చేయవల సింది అంతా ఒక్కటే... మనం నేర్చుకున్నది ఇప్పుడు చూస్తున్నది ఒక్కటే... .ఎక్కువ తిన్నవాడు తక్కువ బ్రతుకుతాడు.. తక్కువ తిన్నవాడు ఎక్కువ బ్రతుకుతాడు ఇది జగమెరిగిన సత్యం అందరికీ తెలుసు... ఆడపడుచులు, అన్నదమ్ములు, కార్మిక, కర్షక సోదరులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ దీనిలో నిమగ్నమై మనం ఉన్నంతలో బతికితే కొంతకాలానికి గొప్ప వాళ్ళం అవుతాం గొప్పతనానికి పోతే లేని వాళ్ళం అయిపోతాం మన బిడ్డల భవిష్యత్తుని కుటుంబాల భవిష్యత్తుని మన అనుసరించి ధర్మంగా న్యాయంగా సత్యంగా బతకాలి అనేదే ఈ రామరాజు చెబుతున్నటువంటి

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఏపీలో నేషనల్ హైవే నాలుగు లైన్లుగా.. ఈ రూట్‌లోనే, గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది



అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం జాతీయ రహదారులపై ఫోకస్ పెట్టింది. కొత్త ప్రాజెక్టులతో పాటుగా మరికొన్ని హైవేల విస్తరణకు సిద్ధమైంది. తాజాగా రాష్ట్రంలో కీలకమైన నేషనల్ హైవే 216 విస్తరణకు సిద్ధమైంది ప్రభుత్వం. ఈ మేరకు నోటిఫికేషన్ కూడా జారీ చేశారు.. ఒంగోలు (ప్రకాశం జిల్లా) నుంచి కత్తిపూడి (తూర్పుగోదావరి జిల్లా) వరకు ఈ హైవేను విస్తరణ చేయనున్నారు. త్వరలోనే ప్రక్రియ ప్రారంభంకానుంది. ఆంధ్రప్రదేశ్‌లో మరో హైవే విస్తరణకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. ఒంగోలు-కత్తిపూడి 216 జాతీయ రహదారిని 250 కిలోమీటర్ల పొడవున నాలుగు లైన్లుగా విస్తరించనున్నారు.. ఈ మేరకు విస్తరణకు సంబంధించి డీపీఆర్‌కు సంబంధించిన నోటిఫికేషన్ జారీ చేశారు. ఒంగోలు నుంచి కత్తిపూడి వరకు చీరాల, బాపట్ల, మచిలీపట్నం, నరసాపురం, అమలాపురం, కాకినాడను కలుపుతూ సముద్ర తీరం వెంబడి ఈ జాతీయ రహదారి నిర్మించారు. ఈ హైవేపై ట్రాఫిక్ బాగా పెరిగింది.. వాహనాల రాకపోకలు అంచనా కంటే ఎక్కువగానే ఉంది.ఈ నేషనల్ హైవేలో టోల్‌గేట్‌లు లేకపోవడంతో పాటుగా దూరం తగ్గడం, ట్రాఫిక్ పెద్దగా లేకపోవడంతో వాహనదారులు ఈ రోడ్డులో వెళుతున్నారు. విశాఖపట్నం వైపు నుంచి వచ్చే వాహనాలు చెన్నై, తిరుపతి, నెల్లూరు, ఒంగోలు వెళ్లేందుకు ఈ హైవే అనుకూలంగా ఉంది. అంతేకాదు గోదావరి జిల్లాల నుంచి విజయవాడవైపు వెళ్లే వాహనాలు ఈ హైవేలోనే వెళుతున్నారు. ఈ క్రమంలో హైవే 216 రద్దీని గమనించి విస్తరణకు సిద్ధమయ్యారు. అందుకే నేషనల్ హైవేను నాలుగు లైన్లుగా మార్చాలని నిర్ణయించారు. జాతీయ రహదారి 216ను నాలుగు లైన్లుగా మారిస్తే ట్రాఫిక్ కష్టాలు తగ్గుతాయని భావిస్తున్నారు. అందుకు తగిన విధంగా ఈ హైవే విస్తరణకు సంబంధించి డీపీఆర్ తయారు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు అధికారులు. ఈ హైవే విస్తరణకు సంబంధించి.. భూసేకరణ, నాలుగు లైన్లుగా ఎలా అభివృద్ధి చేయాలి, ఖర్చు వంటి అంశాలను టెండర్ దక్కించుకున్న సంస్థ సర్వే చేయనుంది. ఈ మేరకు వారు డీపీఆర్‌ను తయారు చేస్తారని ఎన్‌హెచ్ అధికారులు తెలిపారు. ఈ హైవేకు సంబంధించి ప్రక్రియ పూర్తయిన తర్వాతే పనులకు నిధులు విడుదల చేస్తారు. త్వరలోనే విస్తరణ పనులు పట్టాలెక్కనున్నాయి.ఈ జాతీయ రహదారి 216 కీలకంగా మారింది.. చెన్నై వైపు నుంచి విజయవాడ, విశాఖపట్నం వెళ్లే వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గంగా ఉంది. ఈ హైవేలో వెళితే టోల్‌గేట్‌ల బాధ, దూరంగా కూడా తప్పుతుంది.. అందుకే ఈ హైవేపై మొగ్గు చూపుతున్నారు. అలాగే విజయవా డలో ఏదైనా కార్యక్రమం జరిగితే చెన్నై వైపు నుంచి విజయవాడ వైపు వెళ్లే వాహనాలను దారి మళ్లించాల్సి వస్తోంది.. అలాంటి సమయాల్లో ఈ హైవే వైపు వాహనాలను మళ్లిస్తున్నారు. ఈ రోడ్డుకు నేషనల్ హైవే 16కు కూడా కనెక్టివిటీ ఉంది. ఈ అంశాలను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేషనల్ హైవే 216ను విస్తరించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేషనల్ హైవే ప్రాజెక్టు పనులు మరింత వేగవంతం చేస్తున్నారు. కొత్త హైవేలతో పాటుగా పాతవాటిని విస్తరణ చేస్తున్నారు.

# రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ సహా ఈ స్టాక్స్‌తో కాసుల పంట..

న్యూఢిల్లీ : భారత స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం సెషన్లో నష్టపోతున్నాయి. సెన్సెక్స్ 200 పాయింట్లకుపైగా పడిపోగా.. నిఫ్టీ దాదాపు 70 పాయింట్లు కోల్పోయింది. అయితే మార్కెట్లు నష్టాల్లో ఉన్నప్పటికీ.. గత వారం మాత్రం పుంజుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే టాప్ 10 కంపెనీల్లో 6 కంపెనీల మార్కెట్ విలువ రూ. 86 వేల కోట్లకుపైగా పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్లు గత వారం లాభాల జోరును కొనసాగించలేకపోతోంది. సోమవారం సెషన్లో (డిసెంబర్ 30) వార్త రాస్తున్న సమయంలో బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ సెన్సెక్స్ 275 పాయింట్ల నష్టంతో 78 వేల 400 మార్కు పైన ఉంది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి సూచీ నిఫ్టీ 90 పాయింట్లకుపైగా పతనంతో 23 వేల 700 మార్కు పైన కొనసాగుతోంది. ఇక గత వారం స్టాక్ మార్కెట్ సూచీలు లాభపడ్డ సంగతి తెలిసిందే. ఇన్వెస్టర్లకు లాభాల్ని అందించాయని చెప్పొచ్చు. గత వారం సెన్సెక్స్ 657 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ మాత్రం 225 పాయింట్లు పుంజుకుంది. అయితే.. దేశంలో మార్కెట్ విలువ పరంగా టాప్ -10 కంపెనీల్లో .. 6 కంపెనీల మార్కెట్ విలువనే ఏకంగా రూ. 86,847.88 కోట్లు పెరిగింది.ఇక వీటిల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ టాప్ గెయినర్లుగా ఉన్నాయి. ఇన్వెస్టర్లకు గత వారం ఇవే ఎక్కువ లాభాల్ని అందించాయని చెప్పొచ్చు. మొత్తం టాప్ -10 సంస్థల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, హిందుస్థాన్ యూనిలివర్ లాభాలు అందించినవిగా ఉండగా.. మరోవైపు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ , ఇన్ఫోసిస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాత్రం నష్టాల్ని మిగిల్చాయి.సోమవారం రోజు సెషన్ ప్రారంభం కాకమునుపు డేటా ప్రకారం.. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మార్కెట్ విలువ వారం

# ఉన్నత విద్యామండలి చైర్మన్‌గా మధుమూర్తి బాధ్యతలు స్వీకరణ.. తొలిరోజే కీలక సమావేశం



అమరావతి, డిసెంబర్ 30: ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా మధుమూర్తి బాధ్యతలు చేపట్టారు. మంగళగిరిలోని మండలి కార్యాలయంలో ఆయన ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. అధికారులు, ఉద్యోగులు ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. నిట్ వరంగల్‌లో మెకానికల్ సీనియర్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఆయనను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.అలాగే ఏఐసీటీఈ సలహాదారుగా, ఎన్ఐటీల నిధుల సమన్వయకర్తగా, జాతీయ వృత్తి విద్యామండలి సభ్యునిగా.. ఇలా జాతీయ స్థాయిలోనూ వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విశ్వవి ద్యాలయాల ఉపకులపతుల నియామకాలకు వచ్చిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, ఉన్నత విద్యలో వెంటనే తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందితో ఆయన చర్చించారు. ఇక మధుమూర్తి మూడేళ్ల కాలవ్యవధితో ఈ పదవిలో కొనసాగనున్నారు. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఎంపికపై సుదీర్ఘకాలం కసరత్తు చేసిన ప్రభుత్వం చివరకు ఆయనను నియమించింది.

**ప్రశాంతంగా తెలంగాణ ఎంపీహెచ్‌ఏ పరీక్ష.. మొత్తం 84.89 శాతం మంది హాజరు**

తెలంగాణ మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్ (మహిళలు) పోస్టుల భర్తీ కోసం వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ) ఆదివారం (డిసెంబర్ 29) నిర్వహించింది. కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించిన ఈ పరీక్ష (సీబీటీ)కు రాష్ట్ర వ్యాప్తంగా 84.89 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు బోర్డు ఒక ప్రకటనలో వెల్లడించింది. ఈ పోస్టులకు మొత్తం 24,268 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 20,600 మంది పరీక్ష రాశారు. త్వరలోనే ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బీ పేర్కొంది.

# చంద్రబాబు చాణక్యం.. సరికొత్త ఆలోచన.. గుజరాత్ లెవల్లో..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి అనుబంధంగా చీఫ్ మినిస్టర్ ఫెలోస్ పేరుతో ఓ బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఉన్నత విద్యావంతులైన యువకులను ఈ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ టీమ్‌లోకి చేర్చుకోవాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ టీమ్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమల్లో జరిగే తప్పిదాలు, ప్రభుత్వ పాలన, ప్రజల్లో స్పందన, క్షేత్రస్థాయి సమాచారం వంటి అంశాలను సేకరించాలని భావిస్తున్నట్లు సమాచారం.ఏపీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగు రాజకీయాలపై ఓ పుస్తకం రాస్తే.. అందులోని ప్రతి పేజీలో కనిపించే పేరు చంద్రబాబు. 40 ఏళ్లకుపైగా సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఆయనను.. రాజకీయాన్ని వేరుచేసి చూడలేం. నాలుగుసార్లు ముఖ్యమంత్రిగా, విపక్ష నేతగా ఆయన ప్రతీ నిర్ణయం వెనుక ఓ విజన్ ఉంటుంది. చంద్రబాబు విజన్ గురించి ఎవరెన్ని విమర్శలు చేసినా.. ఆయన దార్శనికత కారణంగా సాధించిన విజయాలను అంగీకరించక తప్పని పరిస్థితి. నాలుగోసారి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన చంద్రబాబు.. ఈ సారి పాత తప్పులను పునరావృతం కానివ్వకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు



తెలిసింది.చీఫ్ మినిస్టర్ ఫెలోస్ పేరుతో ఓ కొత్త కార్యక్రమానికి సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి అనుబంధంగా ఈ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ బృందం పనిచేయనున్నట్లు సమాచారం. చీఫ్ మినిస్టర్ ఫెలోస్ టీమ్‌లోకి యువతను తీసుకోనున్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక సంస్థలో చదువుకున్న పాతిక మంది ప్రతిభావంతులైన యువతను ఈ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ టీమ్‌లోకి తీసుకోనున్నట్లు తెలిసింది. వీరికి మంచి జీతాలు కూడా ఇవ్వనున్నారు. వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చిన తర్వాత వీరికి జిల్లాల బాధ్యతలు అప్పగిస్తారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఏప్రిల్ నుంచి ఈ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ కార్యరూపం దాల్చనున్నట్లు సమాచారం.చీఫ్ మినిస్టర్ ఫెలోస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, వాటి అమల్లోని లోటుపాట్లు, పాలనలో సమస్యలు, వాటికి పరిష్కారాలు, క్షేత్రస్థాయిలో ప్రజల అభిప్రాయాలు ఇలాంటి అంశాలపై ఈ టీమ్ సభ్యులు పనిచేస్తారు. ఈ అంశాలపై అధ్యయనం జరుపుతూ ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో జరిగే సమాచారాన్ని నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు చేరవేయటం ఈ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ టీమ్ ముఖ్య ఉద్దేశం. అలాగే ఉన్నత విద్యావంతులు కావటంతో వివిధ సమస్యలకు పరిష్కారాలను సూచిస్తూ పాలనలోనూ సహాయకారిగా చీఫ్ మినిస్టర్ ఫెలోస్ ఉంటుందని చంద్రబాబు భావిస్తున్నారట.మరోవైపు ఇలాంటి బృందాలను ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు నియమించుకున్నారు. గుజరాత్ ముఖ్యమంత్రి కార్యాలయం కోసం ఐఐఎం అహ్మదాబాద్ అప్పట్లో ఇలాంటి బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలలో ఈ బృందాల పనితీరు ఎలా ఉంది, ఏమైనా మార్పులు చేయాలా వంటి అంశాలను పరిశీలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించినట్లు సమాచారం. మరోవైపు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను చంద్రబాబు ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ విజన్ డాక్యుమెంట్ కల సాకారం కోసం ఏమేం చేయాలనే దానిపై ఫోకస్ పెట్టారు. ఈ విషయంలోనూ చీఫ్ మినిస్టర్ ఫెలోస్ టీమ్ సహకరిస్తుందని భావిస్తున్నట్లు సమాచారం.

# చంద్రబాబుపై పేర్ని పొగడ్తలు - కొత్త లాజిక్ తో టీడీపీ ఆగ్రహావేశాలు?

అమరావతి : ఏపీ రాజకీయాల్లో తాజాగా ఓ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. చంద్రబాబు అంటేనే అంతెత్తున లేచే వైసీపీ మాజీ మంత్రి పేర్ని నాని తాజాగా ఆయనపై పొగడ్తలు కురిపించారు. అలా అని వైసీపీని వీడి టీడీపీలోకి వెళ్లేందుకో, లేక రేషన్ బియ్యం కేసు నుంచి తప్పించుకునేందుకో కాదు చంద్రబాబు హుందాతనం ఎలా ఉంటుందో స్వయంగా తెలుసుకున్న పేర్నినాని ఆయన్ను ప్రశంసించారు.అయితే ఈ విషయంలో సహజంగా చంద్రబాబు పార్టీ టీడీపీ శ్రేణులకు సానుకూలంగా కనిపించాలి కానీ అలా జరగలేదు. దీని వెనుక మరో కారణం ఉంది.బందరులో పేర్ని నాని కుటుంబం నిర్వహిస్తున్న ఓ గోడౌన్ లో పౌరసరఫరాల శాఖ భారీ ఎత్తున రేషన్ బియ్యం స్టోర్ చేసింది. అయితే ఇవి అనుకోకుండా మాయం అయ్యాయి. ఒకటీ రెండూ కాదు ఏకంగా 7 వేల బస్తాలకు పైగా రేషన్ బియ్యం మాయమైంది. ఇందులో తొలుత గుర్తించిన 3500 వేల బస్తాల బియ్యానికి గానూ పరిహారంగా డీడీలు తీసి పేర్ని కుటుంబం ప్రభుత్వానికి కట్టేసింది. అయితే మిగిలిన బియ్యానికి డీడీలు కట్టేలోపు పేర్నికి పోలీసులు నోటీసు లు ఇవ్వడం, అరెస్టుకు ప్రయత్నిస్తుండటం, ఆయన కుటుంబ సభ్యులు హైకోర్టుకు వెళ్లి బెయిల్ కోసం ప్రయత్నించడం జరిగిపోయాయి.ఈ నేపథ్యంలో రేషన్ బియ్యం స్కాంలో ఉన్న పేర్ని నానిని, ఆయన కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదంటూ ప్రభుత్వంపై టీడీపీ అనుకూల మీడియా ఒత్తిడి పెంచుతోంది. ఈ నేపథ్యంలో పేర్ని కుటుంబం పరారీలో ఉందని కూడా వార్తలు వడ్డిస్తోంది. దీనిపై స్పందించిన పేర్ని నాని మీడియా ముందుకు వచ్చారు. తాను ఎక్కడికీ పారిపోలేదన్నారు. అలాగే తన భార్య జయసుధ అరెస్టు విషయంలో చంద్రబాబు వ్యవహారశైలిని ఆయన మెచ్చుకున్నారు. ఈ కేసులో తన భార్య జయసుధ అరెస్టు కోసం ఓ మంత్రి ఎంత ఒత్తిడి తెచ్చినా చంద్రబాబు మాత్రం నో అన్నారని, తద్వారా హుందాగా వ్యవహరించారని పేర్ని ప్రశంసించారు.అయితే దీనిపై టీడీపీ సానుకూలంగా స్పందించాల్సి ఉంది. కానీ టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు మాత్రం ఈ విషయం వదిలేసి పేర్నికి సీఎంవోలో జరిగిన విషయం ఎలా లీకైందనే ప్రశ్నలు అడగటం మొదలుపెట్టారు. సీఎంవోలో కోవర్టులు



ఉన్నారని తాము ఎప్పటి నుంచో చెబుతున్నామని, అయినా చంద్రబాబు పట్టించుకోవడం లేదని గగ్గోలు పెడుతు న్నారు. దీంతో ఇప్పుడు పేర్ని చంద్రబాబును పొగిడినందుకు మెచ్చుకోకుండా సీఎంవోలో కోవర్టుల పేరుతో సొంత ప్రభుత్వాన్ని వీరు టార్గెట్ చేయడమేంటన్న చర్చ జరుగుతోంది.

# మహాకుంభ మేళాకు మనకు ప్రత్యేక రైళ్లు - రూట్, షెడ్యూల్..!

అమరావతి : మహాకుంభ మేళాకు కోట్లాది మంది భక్తులు తరలి రానున్నారు. ఇప్పటికే ఇందుకు అనుగుణంగా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి మహా కుంభమేళా కు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. ఈ రైళ్లను జనవరి 18 నుంచి ఫిబ్రవరి 25 వ తేదీ మధ్యలో నడపనున్నారు. ఏపీలోని పలు స్టేషన్ల మీదుగా వెళ్లే రైళ్ల షెడ్యూల్ ను అధికారులు వెల్లడించారు.తిరుపతి నుంచి బనారస్ వరకు నాలుగు ప్రత్యేక రైళ్లను అధికారులు ప్రకటించారు. జనవరి 18, ఫిబ్రవరి 2, 15, 22, 25 తేదీల్లో ఈ రైళ్ల రాకపోకలు ఉండనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు నెల్లూరు, ఒంగోలు, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, నిడుదవోలు, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, ఎలమంచిలి, అనకాపల్లి, రాయగడ, మునిగడ మీదుగా బనారస్ చేరుకోనుంది. అదే విధంగా బనారస్ - విజయవాడ మధ్య రైళ్లను అధికారులు ఖరారు చేసారు.బనారస్ - విజయవాడ మధ్య నడిచే నాలుగు ప్రత్యేక రైళ్లు జనవరి 20, ఫిబ్రవరి 2,



17,24,25 తేదీల్లో నడవనున్నాయి. ఈ రైలు సాయంత్రం 5.30 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5.30 గంటలకు విజయవాడ చేరుతుంది. అదే విధంగా నర్సాపూర్ నుంచి బనారస్ కు రెండు ప్రత్యేక రైళ్లు జనవరి 26, ఫిబ్రవరి 2 తేదీల్లో నడపాలని నిర్ణయించారు. ఈ రైళ్లు ఉదయం 6 గంటలకు బయల్దేరి మధ్నాహ్నం 3.45 గంటలకు బనారస్ చేరుతుందని వెల్లడించారు. ఇక.. బనారస్ నుంచి నర్సాపూర్ మధ్య మరో రెండు రైళ్లను ప్రకటించారు.ఈ రైళ్లు జనవరి 27, ఫిబ్రవరి 3న నడవనున్నాయి. సాయంత్రం 5.30 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు నర్సాపురం చేరుతాయి. అదే విధంగా కుంభమేళా కు వెళ్లే భక్తుల కోసం 20 ప్రత్యక రైళ్లను కొనసాగించాలని అధికారులు నిర్ణయించారు. ఈ రైళ్లు జనవరి 1 నుంచి మార్చి నెలాఖరు వరకు అందుబాటులో ఉండనునున్నాయి. ఈ రైళ్లకు రిజర్వేషన్లు ప్రారంభించారు. కాగా, రద్దీకి అనుగుణంగా మరిన్ని సర్వీసుల పైన నిర్ణయాలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేసారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# Reaching for the stars, ruining the earth

In 2024, a year of rising conflicts and environmental crises, the race for space supremacy highlights a paradox: we look to the stars while neglecting our planetThat was a harrowing near-miss. Trump endured an assassination attempt, and the ensuing spectacle was nothing short of fantastical. As he emerged, emboldened and defiant, a self-proclaimed martyr rallying Americans to "fight…fight…fight," the undercurrent of turmoil in the U.S. political sphere became irrefutable. Following the attack, responsibility was squarely placed on the Secret Service, prompting the resignation of its chief, Kimberly Cheatle. However, the pivotal question is not about security oversights but rather the significance of his survival.The fact that Trump has now emerged from such an ordeal only solidifies his centrality in American political discourse. His rhetoric will escalate to unprecedented levels of provocation, further inflaming a deeply divided nation. As January 20 nears and he ascends to the presidency as the 47th leader, we must confront an uncomfortable truth: America is on the precipice of a more ominous epoch. This is not merely about one man's political endurance—it is about the disintegration of American society itself, driven to the brink by long-standing forces in motion.On the broader geopolitical stage, 2024 has been a year of unsettling reconfigurations.In Asia, China's dominance over Taiwan is undeniable, with global consensus growing that Beijing's ambitions will not yield to Western opposition. For years, the U.S. has provoked China through military deployments and arms to Taiwan. Yet, China's psychological and economic warfare has shifted the global balance of power, eroding America's influence in the Pacific. Despite this, the U.S. persists, its foreign policy increasingly marked by desperation and entrenched arrogance.Meanwhile, the war in Ukraine, now in its third year, serves as a painful reminder of the West's misguided strategy of intervention. NATO's resolve is deteriorating, and support for Kyiv is dwindling in many Western capitals as the economic cost of the war becomes more pronounced. Public disillusionment with the conflict is palpable, yet the U.S. continues to allocate resources to a war with no clear resolution in sight.The arms industry flourishes, and NATO's failure to pursue a diplomatic resolution leaves a bitter aftertaste, as Russia, empowered by internal European divisions, presses its advantage. In 2024 alone, the global arms trade reached a staggering $632 billion, with much of that revenue enriching manufacturers who profit from relentless destruction. The grim reality is that war has evolved into a lucrative enterprise, sustaining the military-industrial complex while civilians bear the cost.A similar dynamic is unfolding in West Asia, where Israel's military actions against Palestine and Lebanon have extended into Syria by year's end, driven by a voracious expansionist agenda, all under the protective mantle of U.S. support. The missile exchanges between Iran and Israel risk escalating into full-scale warfare, with no resolution in sight.Yet, the West remains obsessively focused on preserving its hegemonic power, blatantly disregarding the mounting humanitarian catastrophes. In parallel, the Arab world exposes its deep-seated fragmentation, driven by centuries-old dogmas and self-serving political agendas, all of which continue to wreak havoc on the lives of millions of Muslims.The situation in South Asia mirrors this instability. With the re-election of Narendra Modi and the BJP, India is significantly expanding its global influence, even as internal crises—such as communal violence in the Northeast and Kashmir—continue to intensify, with the government blaming its negligence.India is poised to become the world's third-largest economy within five years, yet rising tensions with the United States present an opportunity to reassess the true nature of America's 'Asia Pivot.' As tensions escalate in Pakistan and neighbouring Afghanistan, the region teeters on the brink of broader conflict. Political instability in Bangladesh, exacerbated by alleged U.S.-sponsored 'people's protests' that ousted Sheikh Hasina, and fragile politics in Nepal, which increasingly aligns with China, further fuel the growing unease.Sri Lanka and the Maldives, after years of political turmoil, have found a degree of stability by year's end. Sri Lanka, in particular, has experienced a remarkable political shift, with a single party securing a supermajority in parliament, now populated by a wave of inexperienced young politicians.While the Maldives continues to navigate its political challenges, South Asia—often dismissed as a 'dead regional idea'—remains a crucial player in global geopolitics. Meanwhile, in 2024, Africa boldly rejects colonial influence, with nations like Niger, Burkina Faso, Senegal, and Chad expelling French forces and reclaiming sovereignty. Yet, the continent's vast resources fuel a neocolonial scramble, exposing deep-rooted corruption and divisive leadership. Despite efforts to break free, Africa remains trapped by external exploitation and the greed of its elites, hindering true autonomy and progress.At the same time, the relentless march of artificial intelligence in 2024 highlights a more subtle threat: the obliteration of labour.Entire industries, from retail to finance, have been disrupted by automation, leaving millions of workers displaced. In the U.S., unemployment rates hovered around 4.5% in 2024, but these statistics scarcely reflect the many individuals who have been relegated to underemployment or excluded from the labour market entirely. Meanwhile, global projections suggest that job displacement due to automation will increase by up to 30% over the next decade. While the technocrats celebrate AI's progress, millions are left behind. Simultaneously, the integration of AI into military systems raises the frightening possibility of autonomous warfare, where human lives are subject to the whims of algorithms.In 2024, climate change worsened, but leaders offered only empty words. The COP29 collapse highlighted the wealthiest nations' evasion of responsibility, leaving the vulnerable to suffer while the crisis, fueled by inequality and unchecked industrialisation, deepened. By 2024, over 700 million people worldwide were living in extreme poverty, with hunger rates climbing sharply due to both the economic pressures of conflict and climate-related calamities.For many, securing enough food to survive has become an increasingly insurmountable struggle.In space, the race for hegemony reached new heights, as the U.S., China, and private corporations competed for supremacy in the cosmos.Yet, one must question: why are such vast resources being allocated to space exploration when the world's most pressing issues remain unaddressed? The billions being invested in Mars colonisation could be better used to address the problems on Earth, yet the Western obsession with space reflects a deeper sense of hubris.Humanity looks to the stars but fails to confront the crises that are unfolding on its soil.The year 2024 will be remembered as one that exposed the profound contradictions of our age. The Western world is at war with itself, consumed by political divisions, economic inequality, and an incapacity to respond to the genuine challenges of our time. The rise of populism, authoritarianism, and unchecked technological advancement portends a future in which the divide between the rich and the poor widens, and the planet teeters on the brink of environmental collapse. In this environment, the struggle for survival will no longer be merely political—it will be existential.We are increasingly forfeiting our collective responsibility, continuing to vie for better accommodations in a sinking vessel, fully aware that we are all doomed to submerge. As we enter 2025, may we dare to confront the tumult of our times with the audacity to question everything, forging a future that challenges the very forces seeking to dominate us. Wishing you a year of purpose and unity.

# The statesman and a gentleman


Dr Singh's journey from a humble student to a distinguished statesman is a testament to perseverance, intellect and humilityAs the country mourns the death of former Prime Minister Manmohan Singh who breathed his last on 26th December 2024 at the age of 92. The world leaders condone the death of a man who was a common man's Prime Minister and a golden boy of destiny.He ruled the nation for 10 years after having successfully dealt with the economic crisis of 1991 when the then Prime Minister Narsimha Rao appointed him Finance Minister and the rest is history of dismantling the license raj and ushering in economic liberalization of the economy and the nation is grateful to him and the Narsimha Rao for opening up the economy of caged lion that is India the benefits of which the nation is reaping today. I write this article when the country's politics is witnessing high conflicts and drama and the entire gamut of politicians coming from a background which is miles away from Dr Manmohan Singh's academic background as most of the time the politicians are jostling with each other in the quest for power, position and money.The fractured polity of India is the creation of politics of power and money which also seamlessly spreads across sectors of society and administration. Dr Manmohan Singh was born in Pakistan and came to India as a poor student but due to the sheer dent of his talent, perseverance and hard work obtained a scholarship and attained high educational qualifications as an economist from the University of Cambridge and Oxford. As an academician and economist, he served the nation with



dignity and aplomb as an officer and bureaucrat in the Planning Commission, Chief Economic Advisor and Secretary in the Ministry of Environment, Governor of the Reserve Bank of India, Chairman of the University Grant Commission and finally as politician member of Rajya Sabha for more than 30 years and Prime Minister for 10 years.The luck favours the brave as the saying goes and he had plenty of it.No Prime Minister in the past nor the near distant future is going to have such a background and rich profile as Dr Manmohan Singh has and with this, he has etched his name in the history of India. As such no academician or economist in India could hope to achieve the post of Prime Minister of India considering our varied polity and its nature. Most of the professionals end up on bureaucratic posts and some may occupy the constitutional position of President or Vice-President of India or Governors. Sonia Gandhi will also be remembered for choosing him as Prime Minister of India after she was elected as leader of the Congress Parliamentary Party in the year 2004 and refused to hold the post considering opposition to her foreign origin.The Indian masses specially educated elite and young brains aspiring to be great leaders in many fields including politics must take several lessons from the life of Dr Manmohan Singh. The first, he was talented and humble but more than that he had a very high emotional intelligence. These days lot of people in diverse fields end up failing even though they have high calibre, capability, knowledge and intelligence but lack emotional intelligence. It is the emotional intelligence that frames the mental makeup of individuals reflected in their demeanour while dealing with people of diverse background and situati ons.Second, he had an uncanny talent for perceiving things with poise and confidence coming his way and organizing his capability most efficiently for the benefit of his organizations and ultimately for the country as Prime Minister of India and for his party. Many of our leaders in politics as also in bureaucracy lack poise and confidence and that results in making mistakes at crucial times. Third is how to handle provocative situations and when to be outspoken. This quality is essential while handling diversified issues with conflicting claims and counterclaims in both politics and administration. The fourth is to be silent like when Rahul Gandhi tore a proposed bill of his government publically, and act firm like a solid rock and take a decision to its logical end without any compro mise.The iron will he had shown when while signing the nuclear deal with America had shown his strong commitment and capability to carry his decision to its logical end even though the CPM withdrew support for his government. His government was, however, bailed out by the Samajwadi party but it has shown his strong personality as a national leader while dealing with international diplomacy. This attitude is the hallmark of excellent leaders who can balance things considering what is best for the governance and the country.The fifth lesson which is most important for today's leaders is; that he was above favouritism, caste or religion and thus deftly handled his government with loyalty to his party leader and the country. However, sometimes the hangers-on in power especially in the bureaucracy do play mischief as observed by this writer nevertheless, such things always happen with all powerful posts and people.Though he was criticised by the opposition he maintained his poise and firmly remained loyal to his way of doing things and because of his scholarly eloquence and demeanours he was respected by all world leaders who mattered in international diplomacy. Dr Manmohan Singh, the academician par excellence, achieved dazzling heights. Such personas are born in politics once in a century or not born at all. I hope the current politicians of his party and the budding politicians/social and administrative aspirants imbibe these virtues to become effective leaders of tomorrow, which India needs today.

# Azerbaijan President Blames Russian Soil For Plane Crash That Killed 38

Azerbaijan's President, Ilham Aliyev, has made shocking claims regarding the tragic crash of an Azerbaijan Airlines passenger plane in Kazakhstan that killed 38 people.On Sunday, Aliyev stated that the plane, which was flying over Russian airspace, was struck by gunfire originating from Russian soil.His comments came during a broadcast on Azerbaijan's state television, where he expressed his disappointment that certain Russian circles had attempted to suppress the truth surrounding the crash.Aliyev suggested that false narratives were being spread and urged Russian authorities to acknowledge the incident, apologize to Azerbaijan, and share the facts with the public in a timely manner. He emphasized that Russia should have taken responsibility for the tragic event, given the close ties between the two countries.The incident occurred on Wednesday when Flight J2-8243, travelling from Baku to Aktau in Kazakhstan, crashed, initially believed to have been caused by a bird strike or dense fog. However, later reports indicated that the plane may have been downed by Russian air defence systems, possibly in connection with military operations targeting Ukrainian drones.In response to the incident, Russian President Vladimir Putin expressed his regret for the "tragic event" but refrained from taking full responsibility, instead offering an apology for the incident that occurred over Russian airspace. Putin's apology came just days after Azerbaijan's President called for more transparency in the investigation. Ukrainian President Volodymyr Zelensky, meanwhile, has called for clear explanations from Putin regarding the crash, voicing his condolences and demanding accountability for the loss of life.The White House has also weighed in, suggesting that initial evidence points to the involvement of Russian air defense systems in the crash. The U.S. government has offered assistance in investigating the incident, while the United Kingdom has called for an independent probe into the matter.As the investigation continues, both



Azerbaijan and international observers are calling for full transparency and clarity on what led to the loss of so many lives. The tragic crash has raised serious concerns over air safety, especially in conflict zones where military operations may interfere with civilian flights.

# Jeju Air Plane Crash



On December 29, 2024, a tragic plane crash occurred at Muan International Airport in South Korea. A Jeju Air flight 7C2216, travelling from Bangkok, crashed while attempting to land, resulting in a catastrophic explosion.The flight, carrying 175 passengers and six crew members, was nearing the airport around 9 am local time when disaster struck. Only two survivors, both flight attendants, were found alive.Investigations suggest several factors may have contributed to the crash. The aircraft had encountered difficult conditions during its descent, including a potential bird strike. Shortly before the crash, the control tower issued a bird strike warning, and soon after, the pilots declared an emergency with a mayday call.According to reports, a passenger even texted a relative saying a bird was stuck in the wing, with a chilling final message: "Should I say my last words?"Bird strike: The plane may have collided with birds, causing damage to the landing gear. This could have prevented the gear from deploying properly during the landing attempt.Landing gear failure: The failure to deploy the landing gear might have led the aircraft to land on its belly, which is a dangerous maneuver.After the mayday call, the plane made an unsuccessful attempt to land. As it touched down, the landing gear failed, and the plane continued to skid, ultimately crashing into a wall at the end of the runway. The collision resulted in an intense fireball that engulfed the aircraft.

The Aftermath

By the time emergency responders arrived, the fire was extinguished, but the plane was completely destroyed. Officials reported that passengers were likely ejected from the aircraft upon impact, leaving little chance of survival. The identification of the deceased is ongoing, as authorities continue to recover remains from the wreckage.The crash, now considered the deadliest air accident involving a South Korean airline in nearly three decades, has raised serious concerns about aviation safety. 120 people were confirmed dead by the afternoon, and the investigation continues into the precise causes of this devastating tragedy.

Final Thoughts

The Jeju Air crash serves as a painful reminder of the unpredictable dangers that can occur in aviation. While investigations into the bird strike, weather conditions, and mechanical failure are still underway, this incident highlights the importance of continuous improvement in air safety protocols and aircraft technology.

# ISRO Expands Its POEM Capacity Threefolds




The Indian Space Research Organization (ISRO) is gearing up for a significant launch with its PSLV C-60 mission. Scheduled for 9:58 pm on 30th December, this mission aims to demonstrate in-space docking of two spacecraft. It will also carry 24 experimental payloads designed by start-ups and academic institutions from across India.Among the payloads, Hyderabad-based N Space Tech is excited about launching its first payload, SwetchaSAT-Vx. This Ultra-high frequency (UHF) communication payload will enable communication between satellites and ground stations. "SwetchaSAT-10 represents our dedication to developing reliable satellite communication systems," said Divya Kothamasu, founder of N Space Tech.The mission includes ten payloads from start-ups and academic institutions. Mumbai-based Manastu Space will launch VYOM-2U, a monopropellant offering a safer alternative to hydrazine. Bengaluru's RV College of Engineering plans a microbiological experiment with RVSAT-1, while students from Amity University in Mumbai aim to study plant growth in space.

ISRO has expanded the capacity of its PS-4 Orbital Experiment Module (POEM) threefold compared to previous missions. This module allows the final stage of the rocket to conduct microgravity experiments for up to three months instead of becoming space debris after deploying primary satellites.

Boosting Private Sector Participation

The private space sector in India has seen rapid growth since 2020, with start-ups increasing to nearly 266. The government informed Parliament that IN-SPACe has signed around 71 MoUs with private start-ups to support space systems and applications development. This initiative aims to boost industry participation in manufacturing launch vehicles and satellites.Traditionally, launching payloads into space has been costly for smaller organisations due to high expenses. The POEM platform offers a cost-effective solution for budding space start-ups to conduct in-orbit experiments while focusing on innovation.

**Details of the Mission**

The PSLV C-60 mission will see the PS-4 stage re-started twice after separating the two primary spacecraft, each weighing 220 kg. This process will lower it to a 350 km circular orbit. Any remaining propellant will be used through the main engines for safety purposes.The PS-4 stage will be powered by flexible solar panels and a 50Ah Lithium-ion battery. Out of the total 24 payloads, 14 are from various ISRO centres, including Vikram Sarabhai Space Centre and Space Physics Laboratory.

# Tamil Nadu CM MK Stalin To Inaugurate Glass Fiber Bridge Connecting Vivekananda Rock To Thiruvalluvar Statue

Tamil Nadu Chief Minister MK Stalin will inaugurate the new glass fiber bridge connecting Vivekananda Rock Memorial and the Thiruvalluvar Statue in Kanyakumari. This 77-metre-long and 10-metre-wide architectural wonder, costing Rs 37 crore, will enable tourists to visit the statue even during rough seas and low water levels.The state government has planned a three-day celebration ending on January 1. However, due to Manmohan Singh's passing, art events on December 31 are cancelled. The January 1 events will occur tomorrow instead. Kanyakumari is adorned with vibrant lights for the occasion, and a laser light show will illuminate the Thiruvalluvar statue at night.During these festivities, Chief Minister Stalin will present the




Thirukkural and award prizes to 25 deserving individuals. Additionally, he will visit the Poompuhar boat station and pay floral tributes to Padamalar. These celebrations aim to highlight Tamil culture and heritage while attracting tourists from across India and abroad.

Broadcasting Celebrations Across Chennai

The Chennai Corporation plans to broadcast these celebrations live across 15 zones including Thiruvottiyur, Manali, Madhavaram, Royapuram, Ambattur, and Kodambakkam. This initiative allows residents throughout Chennai to partake in the festivities and witness the grandeur of the Thiruvalluvar statue. The silver jubilee of the Thiruvalluvar statue underscores its enduring legacy as a symbol of Tamil poet-philosopher's wisdom. The event promises to draw large crowds eager to celebrate this milestone while enjoying cultural displays that promote Tamil heritage.







# టీమిండియా చరిత్రలో చిరస్మరణీయం: ఎన్నో మెరుపులు- కొన్ని మరకలూ



2024.. భారత క్రికెట్ జట్టు చరిత్రలో చిరస్మరణంగా మిగిలిపోతుంది. ఎన్నో మెరుపులు, కొన్ని పరాజయపు మరకలు జట్టును పలకరించాయి. ఓ సగటు అభిమానిని భావోద్వేగాల్లో ఓలలాడించాయి. ఆనందం.. ఆగ్రహం సమంగా చవి చూడాల్సొచ్చిందీ ఏడాదిలో.

**2007 తరువాత..**

టీ20 వరల్డ్ కప్ 2024 విజేతగా నిలిచింది టీమిండియా. ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాను ఏడు పరుగుల తేడాతో మట్టికరిపించింది. ఈ విజయంతో రెండోసారి ఛాంపియన్‌గా నిలిచిన చరిత్ర సృష్టించింది. టీ20 వరల్డ్ కప్‌ను రెండుసార్లు అందుకోవడం ఇదే రెండోసారి. 2007లో తొలిసారిగా విజేతగా నిలిచింది. మళ్లీ ఇప్పుడే.ఈ ఏడాది జూన్ 29వ తేదీ రాత్రి వెస్టిండీస్ బ్రిడ్జిటౌన్‌లో జరిగిన ఫైనల్స్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న భారత్.. నిర్ణీత 20 ఓవర్లల్లో ఏడు వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. 177 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా చివరి బంతి వరకూ పోరాడింది గానీ విజయాన్ని అందుకోలేకపోయింది. 169 పరుగలు వద్దే నిలిచిపోయిందా జట్టు ప్రస్థానం.

**ఆదుకున్న కోహ్లీ, అక్షర్..**

ప్రారంభంలోనే వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడిన టీమిండియాను విరాట్ కోహ్లీ ఆదుకున్నాడు. 59 బంతుల్లో రెండు సిక్సర్లు, ఆరు ఫోర్లతో 76 పరుగులు చేశాడు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ పొంది టాప్ ఆర్డర్‌లోకి వచ్చిన అక్షర్ పటేల్ న్యాయం చేశాడు. 31 బంతుల్లో నాలుగు భారీ సిక్సర్లు, ఒక ఫోర్‌తో 47 పరుగులతో రాణించాడు.

**ఒత్తిడికి..**

అనంతరం బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా ఒత్తిడికి లోనైంది. 12 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. క్వింటన్ డికాక్, ట్రిస్టన్ స్టబ్స్ నిలదొక్కుకున్నారు. మూడో వికెట్ భాగస్వామ్యానికి 58 పరుగులు జోడించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్‌లో అదే అతిపెద్ద భాగస్వామ్యం. వారిద్దరూ అవుట్ అయ్యాక మ్యాచ్ భారత్ వైపు మొగ్గు చూపినట్టనిపించింది గానీ హెన్రిచ్ క్లాసెన్ అడ్డు నిలిచాడు.

**కాక పుట్టించిన క్లాసెన్**

27 బంతుల్లోనే అయిదు భారీ సిక్సర్లు, రెండు ఫోర్లతో 52 పరుగులతో బౌలర్లను బెంబేలెత్తించాడు. అతను ఉన్నంత సేపూ మ్యాచ్‌పై ఆశల్లేవు. 151 పరుగుల వద్ద క్లాసెన్ అవుట్ కావడం టర్నింగ్ పాయింట్. భారీ షాట్లు ఆడే డేవిడ్ మిల్లర్ క్రీజ్‌లో ఉండటం కలవరపాటుకు గురి చేసినా చివరి ఓవర్ తొలి బంతికి అతనూ అవుట్ కావడంతో మ్యాచ్ టీమిండియా వైపు మొగ్గింది.

**క్యాచ్ ఆఫ్ ది డికేడ్..**

గెలవడానికి చివరి ఓవర్‌లో 16 పరుగులు చేయాల్సిన దశలో పించ్ హిట్టర్ డేవిడ్ మిల్లర్ తొలి బంతికే అవుట్ కావడం హైలైట్. హార్దిక్ పాండ్యా వేసిన బంతిని వైడ్ లాంగాఫ్ దిశగా భారీ షాట్ ఆడాడు మిల్లర్. బౌండరీ లైన్ దగ్గర గాల్లోకి ఎగిరి దాన్ని అద్భుతంగా అందుకున్నాడు సూర్యకుమార్ యాదవ్. ఆ తరువాత ఇన్నింగ్ ముగియడానికి ఎంతో సేపు పట్టలేదు.

**ఆనంద భాష్పాలు..**

మ్యాచ్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. అతని కళ్లవెంట ఆనంద భాష్పాలు జాలువారాయి. మ్యాచ్ గెలిచిన వెంటనే గ్రౌండ్‌ను ముద్దాడాడు. చిరస్మరణీయమైన విజయం కావడం వల్ల విరాట్ కోహ్లీ, హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్ ఇలా టీమ్ మెంబర్స్ అందరూ భావోద్వేగులయ్యారు.

**అలాంటి జట్టు ఘోర ఓటములు..**

అలాంటి జట్టు ఆ తరువాత కొన్ని చేదు పరాజయాలను ఎదుర్కొంది. ప్రత్యేకించి- స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో ఘోరంగా ఓడిపోవాల్సొచ్చింది. ఆ టెస్ట్ సిరీస్‌ను 3-0 తేడాతో ఓటమి పాలైంది. బెంగళూరు, పుణే, ముంబైల్లో అచ్చొచ్చిన పిచ్‌లపైనా అత్యంత పేలవంగా ఆడింది టీమిండియా.

# అంజలి సినిమాలో నిజమైన 'గేమ్ ఛేంజర్'



రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన గేమ్ ఛేంజర్ సినిమా విడుదలకు సిద్ధం అయ్యింది. దిల్ రాజు ఈ సినిమాను దాదాపుగా రూ.300 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. దిల్ రాజుకు ఈ సినిమా అత్యంత కీలకం అనే విషయం తెల్సిందే. దిల్ రాజు బ్యానర్‌లో ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో అత్యధిక బడ్జెట్ సినిమాగా ఈ సినిమాను చెబుతున్నారు. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న శంకర్ గత పాత సినిమాలను పోలి గేమ్ ఛేంజర్ ఉంటుంది అని, ఇండియన్ 2 సినిమాతో ఈ సినిమాకు అస్సలు పోలిక ఉండదు అంటూ దిల్ రాజుతో పాటు ఇతర యూనిట్ సభ్యులు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు.ఈ సినిమాలో రామ్ చరణ్ డ్యూయెల్ రోల్‌లో కనిపించబోతున్నాడు. తండ్రి కొడుకుగా మొదటి సారి చరణ్ డ్యూయెల్ రోల్ చేసిన నేపథ్యంలో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. అంచనాలకు తగ్గట్లుగా దర్శకుడు శంకర్ ఈ సినిమాను రూపొందించారు. చరణ్‌కి జోడీగా ఈ సినిమాలో ఇద్దరు ముద్దుగుమ్మలు నటించారు. తండ్రి పాత్రలో కనిపించిన చరణ్‌కి జోడీగా తెలుగు అమ్మాయి అయిన అంజలి నటించగా కొడుకు పాత్రలో నటించిన చరణ్ కు జోడీగా కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించింది. ఈ రెండు జంటలకు మంచి స్పందన వస్తుందని చిత్ర యూనిట్ సభ్యులు మొదటి నుంచి చెబుతూ వస్తున్నారు.అంజలి ఈ సినిమాలో అత్యంత కీలక పాత్రలో కనిపించబోతుంది అంటూ యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సెకండ్ హాఫ్‌లో వచ్చే సన్నివేశాల్లో అంజలి పాత్రకు చాలా వెయిట్ ఉంటుంది అంటున్నారు. ఒక విధంగా చెప్పాలి అంటే సినిమాలో ఆమె గేమ్ ఛేంజర్ అంటున్నారు. అంటే కథ మొత్తం ఆమె వల్ల టర్న్ అవుతుంది, సినిమా మొత్తం ఆమె చుట్టూ తిరుగుతుంది. కనుక అంజలి కనిపించిన కొద్ది సమయం అయినా చాలా స్ట్రాంగ్ పాత్రతో కనిపించబోతుంది అంటూ సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో అంజలి లేడీ ఓరియంటెడ్ సినిమాలు ఎక్కువగా చేస్తుంది. చాలా కాలం తర్వాత స్టార్ హీరోకు జోడీగా నటించింది.కియారా అద్వానీ కాలేజ్ లో చరణ్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. ఆమె పాటలకు పరిమితం అయినా అంజలి మాత్రం నటనకు ఆస్కారం ఉంటుంది అంటున్నారు. కచ్చితంగా అంజలి పాత్ర సినిమాకు బలం అన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. అన్ని విధాలుగా ఈ సినిమాపై అంచనాలు పెంచే విధంగా చిత్ర యూనిట్ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. జనవరి 1న సినిమా ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఇక సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ విషయమై నేడు పవన్ కళ్యాణ్‌ను నిర్మాత దిల్ రాజు కలువబోతున్నాడు. ఏపీలోనే సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ఉండే అవకాశాలు ఉన్నాయి.



# తమన్నా 15 ఏళ్ల ప్రయాణంలో భయంకరమైన రోజులా!

మిల్కీబ్యూటీ తమన్నా సినీ ప్రయాణం గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్ , కోలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన నటి. రెండు భాషల్లోనూ దాదాపు స్టార్ హీరోలందరితోనూ పనిచేసింది. ఇండస్ట్రీలో 15 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం ఆమె సొంతం. నటిగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. పాత్రలతో సంబంధం లేకుండా పనిచేసింది. ఐటం భామగానూ సత్తా చాటింది. వెబ్ సిరీస్ ల్లో బోల్డ్ గానూ నటించి సంచలనం సృష్టించిం ది.ఇలా అంది వచ్చిన ప్రతీ అవకాశం వినియోగించుకుని మార్కెట్ లో మిల్కీబ్యూటీ అంటే ఓ బ్రాండ్ గా మారింది. సాధారణంగా నటికి ఇన్నేళ్ల కెరీర్ అన్నది అంత సులభం కాదు. ఎంతో ప్రతిభ ఉంటే తప్ప సాధ్యం కాదు. ఆ విషయంలో తమన్నా తాను సైతం అని నిరూపించింది. అయితే ఓ అభిమాని ఆనందం కోసం ఏం చేస్తుంటారు? అని అడగగా తనలో పెయిన్ బయట పెట్టే ప్రయత్నం చేసింది. 15 ఏళ్ల ప్రయాణమైనా ఇప్పటికీ ఇండస్ట్రీ కొత్తగానే ఉంటుందంది.ఆనందం కోసం ఎప్పుడు వెతకలేదంది. ఎందుకంటే? వృత్తిని మించిన ఆనందం ఇంకేముం టుంది. చేసే పనిలో బోరింగ్ ఉంటుంది. అదే పనిలో భయంకరమైన రోజులు కూడా ఉన్నాయంది. అంతే కాదు ఎన్నో అవమానాలు, విమర్శలు కూడా ఎదురయ్యాయి అంది. అలాగని వాటిని గుర్తు చేసుకుని బాధపడలేదు. వృత్తిలో భాగమని ముందుకె ళ్లిపోయినట్లు చెప్పుకొచ్చింది. ప్రేక్షకుల్ని అలరించడం తప్ప మరే విషయాలు మనసులోకి రానివ్వనంది.అయితే విమర్శలు..అవమానాల గురించి అమ్మడు వివరించలేదు. సినిమా ఇండస్ట్రీలో ఎదిగే క్రమంలో విమర్శలు, అవమానాలు సహజం. అమితాబచ్చన్, చిరంజీవి లాంటి స్టార్లు కూడా ఎన్నో విమర్శలు, అవమానాలు ఎదుర్కొనే లెజెండ్లుగా మారారు.

# రామ్ ఈసారి గట్టిగానే..!



ఎనర్జిటిక్ స్టార్ ఉస్తాద్ రామ్ వరుస ఫ్లాపులతో కెరీర్ కాస్త స్ట్రగులింగ్ లో ఉంది. ఓ పక్క యువ హీరోలు వరుస క్రేజీ సినిమాలతో అదరగొట్టేస్తున్నారు. కానీ రామ్ మాత్రం సినిమాలు చేస్తున్నాడు కానీ ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవట్లేదు. ఈ ఇయర్ వచ్చిన డబుల్ ఇస్మార్ట్ కూడా పోవడంతో రామ్ మరింత డీలా పడ్డాడు. రామ్ సినిమాల్లో సక్సెస్ కన్నా ఫెయిల్యూస్ ఎక్కువ. అయినా కూడా తను డీలా పడకుండా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు.ప్రస్తుతం రామ్ తన నెక్ట్స్ సినిమా మహేష్ డైరెక్షన్ లో చేస్తున్నాడు. లాస్ట్ ఇయర్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టితో మెప్పించిన డైరెక్టర్ మహేష్ రామ్ తో ఒక క్రేజీ సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమా కథ మాత్రమే కాదు రామ్ లుక్ కూడా పూర్తిగా కొత్తగా ఉండబోతుంది. రామ్ లుక్ చూసి ఈసారి గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు అనిపిస్తుంది. తెలుగు హీరోల్లో అటు మాస్ ఇటు క్లాస్ ఎలాంటి కథకైనా పర్ఫెక్ట్ గా సూట్ అయ్యే కటౌట్ తనది.కథల ఎంపికలో ఎంత జాగ్రత్త పడుతున్నా కూడా రామ్ కి సరైన సక్సెస్ రావట్లేదని చెప్పొచ్చు. ఈమధ్య యువ హీరోలు కూడా తమ వెరైటీ కథలతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్నారు. కానీ రామ్ సినిమాలు మాత్రం ప్రేక్షకాదరణ పొందట్లేదు. అందుకే రామ్ ఇక మీద మరింత ఫోకస్ తో సినిమాలు చేయాలని ఫిక్స్ అయ్యాడు. అందుకే మహేష్ డైరెక్షన్ లో చేస్తున్న సినిమా అంతా కొత్తగా ఉండేలా చూస్తున్నాడు. రామ్ లుక్ నుంచి ఈ సినిమా అంతా కూడా ఆడియన్స్ ని సర్ ప్రైజ్ చేస్తుందని తెలుస్తుంది.రామ్ కొత్త సినిమాలో మిస్టర్ బచ్చన్ భామ భాగ్య శ్రీ హీరోయిన్ గా నటిస్తుంది. అటు విజయ్ తో ఒక సినిమా చేస్తున్న భాగ్యం ఇప్పుడు రామ్ సినిమాలో ఛాన్స్ పట్టేసింది. తన అందంతో తెలుగు ఆడియన్స్ మనసుల్లో పర్మినెంట్ ప్లేస్ సంపాదించాలని అమ్మడు బాగానే ట్రై చేస్తుంది. కచ్చితంగా భాగ్య శ్రీకి రామ్ సినిమా లక్ కలిసి వచ్చేలా ఉందని చెప్పొచ్చు. రామ్ కూడా ఈ సినిమాతో చాలా పెద్ద టార్గెట్ పెట్టుకున్నాడని తెలుస్తుంది. మరి మహేష్, రామ్ ఈ కాంబో ఎలా ఉండబోతుందో చూడాలి. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారన్న విషయం తెలిసిందే.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM